జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No : TELTEL/2008/24799

ఆదిలాబాద్, హైదరాబాద్ సంపుటి: 18 సంచిక: 332 శుక్రవారం 06 ఫిబ్రవరి 2026

వెల: రూ.5

పేజీలు: 12

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL


## అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

### యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి): ప్రైవేటురంగ ట్యాక్సీ సంస్థలు ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ పేరిట కొత్త యాప్‌ను తీసుకొచ్చింది.

మిగతా 2లో..

## గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

- సింగిల్ బెంచ్ తీర్పును రద్దుచేసిన ధర్మాసనం
- హైకోర్టు తీర్పుతో అభ్యర్థులకు సీఎం అభినందన

హైదరాబాద్,ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి):



గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది.

మిగతా 2లో..

"ఉచిత కరెంటు దేశానికి ఆదర్శమైంది. ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్. రైతులకు ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుంది. పాలమూరు జిల్లాలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రచారానికి తీసుకువచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి ప్రధాని సహా దేశం మొత్తం నేతలను తీసుకురండి. బీజేపీ అందరినీ ప్రచారానికి తెచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా?. కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో బీజేపీకి చూపిస్తాం. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీ చెప్పారు. ఏం ఇవ్వడానికి ఢిల్లీ నేతలను తెచ్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు గాడిద గుడ్డు తెచ్చారు తప్ప అణాపైసా ఇవ్వలేదు." - రేవంత్ రెడ్డి, సీఎం

# ప్రజాపాలనపై విషం.. చిమ్ముతున్నారు

- ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది
- అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం
- ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది
- పదేళ్లలో బిఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు
- బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం
- త్వరలో కరీంనగర్‌కు రింగ్ రోడ్డు నిర్మిస్తాం
- కరీంనగర్, వరంగల్‌లను జంట నగరాలుగా తీర్చిదిద్దుతాం
- గోదావరి పుష్కరాల్లో బాసర నుంచి భద్రాద్రి వరకు అభివృద్ధి
- రామడుగులోఅడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు
- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్
- పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలని హితవు
- కరీంనగర్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరీంనగర్, ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి): ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో

మిగతా 12లో..



## మేఘాలయలో అక్రమ బొగ్గు తవ్వకాలు

### గనిలో బొగ్గు తవ్వుతుండగా భారీ పేలుడు

### పేలుడు ఘటనలో 16మంది దుర్మరణం

షిల్లాంగ్,ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి): మేఘాలయ రాష్ట్రంలో అక్రమ బొగ్గు తవ్వకాలు మరోసారి భారీ ప్రాణ నష్టానికి కారణమయ్యాయి. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలోని ఓ గనిలో బొగ్గు తవ్వుతుండగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి 16 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే

మిగతా 2లో..

## వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

- రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్
- ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది
- 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు
- దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం
- కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు.. ఓట్ బ్యాంక్ రాజకీయాలు
- రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ
- విపక్షాల నిరసనలు, నినాదాలు.. చివరకు వాకౌట్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి): వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్ర్యం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ,

మిగతా 2లో..

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

### పదేళ్ల బిఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం

### మద్యం ఆదాయం, భూముల అమ్మకం.. ఇదే పాలసీనా?

### రేంవత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి): తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను

మిగతా 2లో..

## పదేళ్లలో ప్రజల కోసం అనేక అభివృద్ధి పనులు

- ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీ
- తులం బంగారం వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి
- సిరిసిల్ల ప్రచారంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి5 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్

మిగతా 12లో..




# సంపాదకీయం

## మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా ?

నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగుచూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. నిజానికి కార్పోరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందలమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం.వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్సిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ పక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. విద్యార్థులకు అండగా ఉన్నామని నిరూపించాలి.

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఖమ్మం,ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి): సంక్షేమ పథకాలు అందించే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెండేళ్లలో అనేక కార్యక్రమాల ద్వారా దీనిని రుజువు చేశామని అన్నారు. ఈ నెల 11న జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గురువారం సుజాతనగర్లో



నిర్వహించిన ప్రచారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రంగుల కండువాలు కప్పుకొని వచ్చి చెప్పే అబద్ధపు మాటలు నమ్మవద్దని, వారికి ఏ అధికారం ఉందని ప్రజలకు పథకాలు అందిస్తారని విమర్శించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఏప్రిల్‌లో ఇస్తామని, స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగా అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన వద్దకు ఎప్పుడైనా రావచ్చని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, కాంగ్రెస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగ సీతారాములు, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లింగం పుష్పావతి, కోటి చింతలపూడి శ్రావణి పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

మొదటిపేజీ తరువాయి..

మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంక కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది.

యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు. తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం.

బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ది పొందారు. 2014 తర్వాత ఎ÷-లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది. అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

మొదటిపేజీ తరువాయి..

కేంద్రమంత్రి అమిత్ షా గురువారం ఈ యాప్‌ను ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేవలు విజయవంతమైన నేపథ్యంలో ఎట్టకేలకు అందుబాటులోకి తెచ్చారు. తొలుత దిల్లీ-రాజధాని ప్రాంతం, గుజరాత్ రాష్ట్రాల్లో సేవలు లభిస్తాయి. రాబోయే మూడేళ్లలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు భారత్ ట్యాక్సీ సేవలను తీసుకొస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. ఇందులో లాభాలు డ్రైవర్లకే వెళతాయని చెప్పారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కార్లు, త్రీవీలర్లు, టూవీలర్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో క్యాబ్ బుకింగ్ సేవల్లో ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయి. డ్రైవర్ల నుంచి ఆయా సంస్థలు కొంతమొత్తం కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. వారి శ్రమను ఆయా కంపెనీలు దోచుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్ కింద 2025 జూన్ 5న 'భారత్ ట్యాక్సీ'కి కేంద్రం రూపకల్పన చేసింది. జీరో కమిషన్, సర్జ్‌ప్రైసింగ్ లేని విధానం, డ్రైవర్లకు లాభాలు పంచిపెట్టడం దీని ముఖ్య ఉద్దేశం. దిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్‌లో డిసెంబర్ 2 నుంచి ప్రయోగాత్మకంగా సేవలందిస్తున్నారు. ఇప్పటి వరకు 3 లక్షల డ్రైవర్లు ఇందులో చేరగా.. లక్ష మంది యూజర్లు రిజిస్టర్ అయ్యారు. రోజుకు 10 వేల రైడ్లు జరిగాయి. సుమారు రూ.10 కోట్లను డ్రైవర్లకు లాభాలుగా అందినట్లు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పేర్కొంది. డ్రైవర్లకు 'సారథి' పేరిట ఆరోగ్య, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సేవింగ్స్ కూడా లభిస్తాయి.

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

మొదటిపేజీ తరువాయి..

విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా నన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.



# కేసీఆర్‌పై విషం కక్కుతున్న సీఎం రేవంత్

## బూతుల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలుస్తారు

## మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శ

హైదరాబాద్,ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికృత మాటలకు సభ్య సమాజం ఛీ కొడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వరుస విమర్శలపై మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌ను జాతిపితగా తెలంగాణ సమాజం పిలుచుకుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపునొప్పి అని ప్రశ్నించారు. బూతుల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి నిరాశ నిస్పృహలో ఉన్నారని చెప్పారు. నీతి లేకుండా జాతి అని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ వైఖరిని ఎండగట్టారు.సీఎం రేవంత్ రెడ్డి భాష, అరాచకాలపై స్పందించాలంటూ తెలంగాణ మేధావులకు ఈ సందర్భంగా హరీశ్ రావు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అదుపు తప్పి ఎలా మాట్లాడుతున్నారో గమనించాలంటూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. ఏడేళ్లలో ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను 11 కిలో కిలోమీటర్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తవ్వామని.. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద మీటర్లు కూడా తవ్వలేదని విమర్శించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో శవాలు బయటకు తీసుకురాలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ఇచ్చారని.. అదే వేదికపై రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని తెలిపారు. ప్రతిసారీ డైవర్షన్ చేయాలనుకుంటే ప్రజలే రేవంత్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి డైవర్షన్ చేస్తారని చెప్పారు. ప్రతి నెలకో కుంభకోణానికి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు హరీష్ రావు. గ్యారెంటీలు నిల్.. స్కామ్‌లు ఫుల్ అంటూ రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన కుర్చీని కాపాడుకోవటానికి బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇచ్చారని చెప్పారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేదన్నారు. పగ ప్రతీకారాలు తప్ప పాలన మీద దృష్టి లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై మండిపడ్డారు. రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఎక్కడ ఇచ్చావో ప్రెస్ క్లబ్‌లో చర్చ పెడదామా? అంటూ సీఎం రేవంత్‌కు హరీశ్ రావు సవాల్ విసిరారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చిన తర్వాత అయినా మారాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా హరీశ్ రావు హితవు పలికారు. రేవంత్ రెడ్డి మారతారన్న నమ్మకం తనకు లేదని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది. గ్రూప్ -1 నియామకాల అంశంలో హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఎందరు, ఎన్ని కుట్రలు పన్ని.. ఉద్యోగ నియామకాలను అడ్డుకోవాలని చూసినా.. వారి కుట్రలు, కుతంత్రాలను ఛేదించి న్యాయ పోరాటంలో విజయం సాధించామని తెలిపారు. న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో 563 మంది గ్రూప్ -1 అభ్యర్థులకు అభినందనలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి గ్రూప్ -1 అధికారులుగా మీరు నియమితులయ్యారు. ఇక రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిస్తున్నానని పేర్కొన్నారు. కాగా.. గ్రూప్ -1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు బెంచ్ కీలక తీర్పు వెల్లడించింది. సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసింది సీజే ధర్మాసనం. గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మెయిన్స్ జవాబు పత్రాలు మళ్ళీ మూల్యాంకనం చేయాలని సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. అయితే సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈమేరకు తీర్పు వెలువరించింది. తుది తీర్పునకు లోబడి నియామకాలు చేపట్టవచ్చని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది సీజే బెంచ్.. ఇప్పటికే 562 మందికి తెలంగాణ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది. ఈ తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

## మేఘాలయలో అక్రమ బొగ్గు తవ్వకాలు

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు, రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పేలుడికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. మేఘాలయలో ర్యాట్ హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, ఈ తవ్వకాలను 2014 నుంచి జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఔఉ÷) నిషేధించింది. ర్యాట్ హోల్ అంటే.. సమాంతరంగా సన్నని గుంత తవ్వుతూ బొగ్గును బయటకు వెలికి తీసే పద్ధతి. సుమారు 3, 4 అడుగుల వెడల్పుతో ఈ గుంతలు ఉంటాయి. అచ్చం ఎలుకలు బొరియలు తవ్వినట్టుగా ఉంటాయి కాబట్టి దీనికి 'ర్యాట్ హోల్ మైనింగ్' అనే పేరు వచ్చింది.

# మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యం

– 3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మంతెన మల్లమ్మ



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంతెన మల్లమ్మ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడిన ఆమె, వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంతెన మల్లమ్మ మాట్లాడుతూ, త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధిదీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. మహిళలు, వృద్ధులు, యువత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరంగా కృషి చేస్తానని అన్నారు. ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇంచార్జిలు సంఘీ సంతోష్, మాజీ కౌన్సిలర్ కొక్కుల స్రవంతి సతీష్, నీలం శ్రీనివాస్ గౌడ్,మల్లేశ్, సాయి, కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్ల ముద్రణ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

– కలెక్టర్ అభిలాష అభినవ్






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, బ్యాలెట్ పేపర్ల ముద్రణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఆదర్శనగర్ లో గల విజయ్ ఆఫ్ సెట్ ప్రింటింగ్ ప్రెస్ లో, మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైనన్ని బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణలో ఎటువంటి లోపాలు తలెత్తకూడదని పేర్కొన్నారు. అనధికార వ్యక్తులను ఎవరిని ముద్రణ కేంద్రంలోకి అనుమతించకూడదని చెప్పారు. ముద్రణ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేంతవరకు పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగించాలని వివరించారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ విధులు కేటాయించిన సిబ్బంది, ముద్రణ తీరును మొత్తం క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జెడ్పీ సీఈవో శంకర్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్‌దే

అజ్మీరా శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి :** మున్సిపల్ ఎన్నికల్లో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని 9, 10, 20వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు డా. రూప్నార్ రమేష్, చునర్కర్ రాజు, బోయిరే మంజుల--తుకారంల తరపున డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మార్కెట్ కమిటీ చైర్మన్లు మంగ, కుడ్మెత విశ్వనాథ్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వానికి రోజు రోజుకూ ఆదరణ పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, పేదలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన దృష్టి ఉందన్నారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ఆసిఫాబాద్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించాలి

• సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి • ఎన్నికల వేళ మద్యం, నగదు పంపిణీకి తావులేదు
• ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు • జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




**నిర్మల్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పూర్తి సన్నద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతా చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణలకు ఆస్కారం లేకుండా ముందస్తుగా రౌడీ షీటర్లు, పాత నేరస్తులు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, అవసరమైన చోట బైండోవర్ కేసులు నమోదు చేసి, ఆయుధాల అప్పగింత (వెపన్స్ డిపాజిట్) ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల సమయంలో మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువుల పంపిణీ ద్వారా ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ తరహా అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించి, అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలని, కోడ్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అన్ని పోలీస్ విభాగాలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో శాంతి భద్రతలు కాపాడాలని స్పష్టం చేశారు.

# పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల అభివృద్ధికి కృషి – ఆడే గజేందర్



**నేరడిగొండ ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీలోని శంకరాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ జితేందర్ సింగ్ సోలంకి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగా రెడ్డి తో కలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల పాఠశాలలు మరింత అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోలంకి జితేందర్ సింగ్, ఉప సర్పంచ్ దర్బార్,గ్రామ నాయక్ లక్ష్మణ్,రోల్ మమడ సర్పంచ్ తొడసం శంకర్,యాపాల్ గూడ సర్పంచ్ మండాడి క్రిష్ణ,దర్భ తండా సర్పంచ్ ఆడే సీతారాం,నక్కల్వాడ సర్పంచ్ నవీన్ కుమార్,మర్లపల్లి ఉప సర్పంచ్ రమేష్,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్,మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అబ్రార్, యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, యండి సద్దాం, సీనియర్ నాయకులు బొజ్జ సాయన్న, మహమ్మద్,సన్నీ రెడ్డి, బుక రాములు,రమేష్,జాదవ్ వసంత్ రావు, సోలంకి మహిపాల్,ఈశ్వర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సరండిలో సేంద్రియ సాగుకు బాట

– నాడెప్ కంపోస్ట్ పిట్‌కు భూమి పూజ -- రైతులకు భరోసా – సేంద్రియ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఉపయోగం: సర్పంచ్ బాపూజీ







**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని నాడెప్ కంపోస్ట్ పిట్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మొహార్లే బాపూజీ శ్రీకారం చుట్టారు, భూమి పూజ నిర్వహించారు. గ్రామాభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే దిశగా ముందడుగు అని గ్రామస్తులు,సర్పంచ్ బాపూజీ అభిప్రాయపడ్డారు. గ్రామానికి చెందిన బెనిఫిషియర్ దుర్గం సుధాకర్ స్థలంలో ప్రారంభమైన ఈ పనులకు సర్పంచ్ మొహార్లే బాపూజీ, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అధికారికంగా కార్యక్రమం ప్రారంభించనట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొహార్లే బాపూజీ మాట్లాడుతూ..ప్రస్తుతం రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల వ్యవసాయ భూముల సారం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిని మార్చాలంటే సేంద్రియ సాగు వైపు రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదని, ఉందన్నారు. నాడెప్ కంపోస్ట్ పిట్ ద్వారా పశు వ్యర్థాలు, వ్యవసాయ అవశేషాలను ఉపయోగించి నాణ్యమైన సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవచ్చని ఆకాంక్షించారు. దీనివల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడి, పంటలకు సహజ పోషకాలు అందుతాయని సూచించారు. నాడెప్ కంపోస్ట్ వాడకం వల్ల రైతులకు సాగు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, అదే సమయంలో పంట దిగుబడులు పెరిగి ఆదాయం మెరుగవుతుందని సర్పంచ్ భావించారు. రసాయనాలపై ఆధారపడని వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో మరిన్ని రైతులకు ఇలాంటి సౌకర్యాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.. నాడెప్ కంపోస్ట్ పిట్ నిర్వహణ, వినియోగం, సంరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సేంద్రియ వ్యవసాయ పథకాలు, రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలపై సమాచారం అందిస్తామని అన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్థిరమైన వ్యవసాయ విధానాలను అవలంబించాలని కోరారు. గ్రామంలో సాగు రంగంతో పాటు మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు పెంచే అభివృద్ధి పనులు కొనసాగించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. నాడెప్ కంపోస్ట్ పిట్ ప్రారంభం గ్రామంలో సేంద్రియ సాగుకు కొత్త దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్త పరిచారు.సీనియర్ మేట్ రాజ్‌కుమార్, బెనిఫిషియర్ దుర్గం సుధాకర్‌తో గ్రామ పెద్దలు, రైతులు తదితరులు ఉన్నారు.

# బంబర గ్రామంలో అక్రమ లే అవుట్ల ముసుగులో భూకబ్జాలు - అధికారుల మౌనం

- వ్యవసాయ భూముల్లో అక్రమ ప్లాట్లు, నిర్మాణాలు
- బంబరలో చట్టాల ఉల్లంఘన నాలాల పరిధిలోనూ అక్రమ కట్టడాలేనా?
- బంబర గ్రామంలో నిబంధనలకు తూట్లు
- అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ? బంబర గ్రామ ప్రజల ఆగ్రహం
- అక్రమ లే అవుట్లు, నిర్మాణాలు -
- ప్రభుత్వ నిబంధనల బహిరంగ ఉల్లంఘన



**కొమురం భీం,జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ రిపోర్టర్. ఫిబ్రవరి,.05 :** వాంకిడీ మండలంలోని బంబర గ్రామంలో ప్రభుత్వ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ వ్యవసాయ భూముల్లో అక్రమంగా ప్లాట్లు వేసి విక్రయాలు జరుగుతున్నాయి. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే ఈ భూములను ఓపెన్ ప్లాట్లు పేరుతో ప్రజలకు చూపిస్తూ అమ్మకాలు నిర్వహించడంతో పాటు, అక్కడే ఇళ్ల నిర్మాణాలు కూడా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ నియమావళి ప్రకారం వ్యవసాయ భూముల్లో గానీ,నాలాలు (వాగులు,కాలువలు) మరియు వాటి పరిధిలో గానీ ఎలాంటి నిర్మాణాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి.లే అవుట్ అనుమతి,నాలా కన్వర్షన్, సంబంధిత రెవెన్యూ మరియు పంచాయతీ శాఖల ఆమోదం లేకుండా కట్టడాలు చేపట్టడం పూర్తిగా చట్టవిరుద్ధం. అయినప్పటికీ ఈ అన్ని నిబంధనలను పక్కనపెట్టి అక్రమ నిర్మాణాలు నిర్బంధం లేకుండా కొనసాగుతుండటంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ కట్టడాల కారణంగా వర్షాకాలంలో సహజ నీటి ప్రవాహం అడ్డుకుపోయి వరద ముప్పు పెరుగుతోందని, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నీరు నిలిచిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని స్థానికులు తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్‌లో రహదారి విస్తరణ,గ్రామ అభివృద్ధి పనులకు తీవ్ర ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమాలకు సంబంధిత అధికారుల మౌనమే ప్రధాన కారణమని, అదే అక్రమ నిర్మాణాలకు ఊతం ఇస్తోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమాలు కళ్ల ముందే జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, పంచాయతీ శాఖలు తక్షణమే స్పందించి, అనుమతులు లేని లే అవుట్లు, అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే తొలగింపులు (డెమోలిషన్) చేపట్టాలని బంబర గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సకాలంలో చర్యలు తీసుకోకపోతే బంబర గ్రామం అక్రమ నిర్మాణాల కేంద్రంగా మారే ప్రమాదం ఉందని,దానికి పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమే కారణమవుతుందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు స్కూల్ డ్రెస్ పంపిణీ



**మమడ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి) :** మామడ మండలం కేంద్రంలో గురువారం అంగన్‌వాడీ పిల్లలకు సర్పంచ్ ఆధ్వర్యంలో స్కూల్ డ్రెస్ చేయడం పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై దుస్తులు అందజేశారు. అంగన్వాడీ సేవలు చిన్నారుల ఆరోగ్యానికి, వికాసానికి ఎంతో తోడ్పడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు క్రాంతి, సాయి సంప్రీత్, పంచాయతీ కార్య దర్శి మంగేశ్, ఉపసర్పంచ్ ప్రవీణ్, అంగన్వాడీ టీచర్లు పాల్గొని కార్యక్రమాన్ని పాల్గొన్నారు.

# అక్రమ కల్ప వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు

– అటవీ శాఖ అధికారులు



**నేరడిగొండ ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా నేరేడిగొండ మండలంలో ఉట్నూర్ అటవీ శాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని పిచరా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మికంగా అటవీ శాఖ అధికారులు తనిఖీలు చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం అటవీ శాఖ అనుమతి పొందిన కలపను మాత్రమే వినియోగించాలని లేనియెడల అటవీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తప్పవని అటవీ శాఖ అధికారి స్వామి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీల్లో భాగంగా స్థానికంగా ఉన్న వడ్రంగి ల వద్దకు వెళ్లి ప్రభుత్వ అనుమతి లేకుండా అటవీ కలపను వినియోగించకూడదు అని తెలిపారు. వడ్రంగి ల వద్ద ఉన్న పర్మిషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో డి వై ఆర్ ఓ, లకన్ సింగ్, బీట్ అధికారి సచిన్, బేస్ క్యాంప్ సిబ్బంది. గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పుష్కరాల పనుల కోసం అధికారుల పరిశీలన

– సర్పంచుల సలహాలు కోరిన అధికారుల బృందం



**లోకేశ్వరం ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** రానున్న 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలలో భాగంగా లోకేశ్వరం మండలం అధికారుల బృందం స్థల పరిశీలన చూశారు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వారు పలు గ్రామాల సర్పంచుల సూచనల మేరకు పుష్కర ఘాట్ల తో పాటు భక్తులకు అవసరమయ్యే మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సర్పంచ్ల బృందం అధికారులకు సూచించారు 2027 జూలై మాసంలో వస్తున్నందున వర్షాలు కురిసే నేపథ్యంలో వాటర్ ప్రూఫ్ పెండెల్సు ఏర్పాటు చేయాలని నీటి సౌకర్యం మరుగుదొడ్ల నిర్వహణ పార్కింగ్ సదుపాయం గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు చేసే సమయంలో గజ ఈతగాలను సైతం ఏర్పాటు చేయాలని సర్పంచులు అధికారుల బృందాన్ని కోరారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు కోరారు సర్పంచుల సలహాల మేరకు నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేస్తామని లోకేశ్వరం మండలం అధికారుల బృందం తెలిపారు వాస్తాపూర్ నుండి బ్రహ్మేశ్వర ఆలయానికి వెళ్లే బీటీ రోడ్డు సైతం పూర్తి చేయిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ భోజన్న ఎంపీడీవో రామకృష్ణ ఎస్సై అశోక్ పంచాయతీరాజ్ ఏ ఈ సాయి వర్ధన్ ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బిఏ ఈ లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్లాపూర్, జోహార్ పూర్, కనకాపూర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు!

- ప్రచార వాహనాలు, ర్యాలీలు, మైక్‌లకు ముందస్తు అనుమతులు తప్పనిసరి : డీఎస్పీ వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పని



సరిగా పాటించాలని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు గురు వారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచారానికి వినియోగించే వాహనాలకు సంబంధించి ముందుగా సంబంధిత మున్సిపల్ కమిషనర్ వద్ద అనుమతి తీసుకోవాలని, అనంతరం డీఎస్పీ కార్యాలయం, మహబూబ్‌నగర్‌లో మైక్ పర్మిషన్, ర్యాలీ పర్మిషన్, బహిరంగ సభల అనుమతులు తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా వాహనాలు వినియోగించడం, మైక్‌లు ఉపయోగించడం, ర్యాలీలు లేదా బహిరంగ సభలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో చట్టాన్ని ఉల్లంఘించే చర్యలు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లు గుర్తించిన యెడల ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని డీఎస్పీ తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరిగేలా అభ్యర్థులందరూ పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ చౌరస్తాలో విద్యార్థి, యువజన సంఘాల నిరసన

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) : జిల్లాలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ



చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో పుట్టగొడుగుల్లా ప్రైవేట్ విద్యాసంస్థలు ఏర్పడుతున్నాయని, సరైన అనుమతులు లేకుండానే కొన్ని పాఠశాలలకు ఎంఈఓ, డీఈఓ స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. లంచాలు తీసుకుని లక్షల రూపాయల మార్పిడి ద్వారా అనుమతులు ఇస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేస్తూ, సంబంధిత అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడుతున్న ఎంఈఓ, డీఈఓలను తక్షణమే సస్పెండ్ చేయాలని కలెక్టర్‌ను కోరారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలను గుర్తించి మూసివేయాలని, విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు. ఈ నిరసనలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాము, లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, శ్రీనాథ్, పీడీఎస్‌యూ నాయకులు మారుతి, బీసీ సంఘం నాయకుడు వెంకటేష్, గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ నాయకుడు భారత్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లబండ తండాలో మారేపల్లి సురేందర్ రెడ్డికి ఘన స్వాగతం

- ప్రజల మధ్యే ప్రచారం సమస్యల పరిష్కారమే లక్ష్యమని హామీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం గొల్లబండ తండాలో కోలాహలం మధ్య ఉత్సాహ బరితంగా కొనసాగింది. స్థానికులు ఘన స్వాగతం పలుకుతూ ఆయనకు మద్దతు ప్రకటించారు. అనంతరం ఇంటింటి ప్రచారంలో భాగంగా సురేందర్ రెడ్డి ప్రతి గృహాన్ని





సందర్శించి ప్రజలను నేరుగా కలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు, కాలనీల అభివృద్ధి వంటి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజల అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి సహకారంతో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ అభివృద్ధి కోసం అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని, ఎప్పుడైనా ప్రజలకు చేరువలో ఉంటానని తెలిపారు. ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతి కాలనీలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తానని, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు సంక్షేమ పథకాల అమలు, పేదల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో డివిజన్‌కు మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తానని చెప్పారు. "ప్రజలతో కలిసి... ప్రజల కోసమే పని చేయడం నా బాధ్యత" అని పేర్కొన్నారు. గొల్లబండ తండా ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ సురేందర్ రెడ్డికి తమ మద్దతు తెలుపగా, ప్రచారం ఉత్సాహభరితంగా కొనసాగింది. స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలమూరు లో అభివృద్ధి ఎక్కడ..? - కాంగ్రెస్ వైఫల్యాలపైమాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజం

- ప్రారంభించిన పనులే పూర్తి చేయలేక ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్ర విమర్శలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కేంద్రంలోని పలు డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



అంతకుముందు మెట్టుగడ్డ మార్కెట్‌ను పరిశీలించి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పాలమూరు పట్టణ అభివృద్ధి పూర్తిగా స్థంభించిపోయిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన టౌన్ హాల్‌ను ఎందుకు ప్రారంభించడం లేదో, వెయ్యి పడకల ఆసుపత్రిని ఎందుకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం లేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో వసతుల కల్పనకు రూ.500 కోట్ల టెండర్లు ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. హరిత హోటల్ రెండు సంవత్సరాలుగా మూతపడినట్లే ఉందని, మార్కెట్లు, శిల్పారామం, ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులు ఎందుకు పూర్తి కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీ గురుకులాలు, మన్యకొండ రోప్‌వే వంటి ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయాయని, ఇవన్నీ కాంగ్రెస్ వైఫల్యాలేనని ఆరోపించారు. పట్టణ ప్రజలకు కనీసం మంచినీరు కూడా అందించలేకపోతున్నారని,



పేదల కోసం నిర్మించిన మార్కెట్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయడం తగదని, అవసరమైతే వేరే ప్రదేశంలో పెద్దగా నిర్మించాలని సూచించారు. మెట్టుగడ్డ మార్కెట్ ప్రస్తుతం మందుబాబులకు అడ్డాగా మారిందని, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తూ, ముఖ్యమంత్రిని బెదిరిస్తూ నిధులు తీసుకురాకుండా రాజకీయాలు చేస్తున్నారని స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై మండిపడ్డారు. ప్రజల కోసం పనిచేయకుండా టిక్కెట్లు అమ్ముకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, కార్యకర్తలను కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఓట్లకు గౌరవంగా ముఖ్యమంత్రితో సత్సంబంధాలు కొనసాగించి నిధులు తెచ్చుకోవాలని సూచించారు. తన ఎన్నికల్లో బీజేపీ - కాంగ్రెస్ కలిసి పనిచేశాయని, ఇప్పుడు కూడా అదే తీరులో ముందుకు వస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటివరకు వ్యక్తిగత విమర్శలు చేయలేదని, అవసరమైతే నిజాలు బయటపెడతానని హెచ్చరించారు. తమ హయాంలో మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, కనీసం తాము ప్రారంభించిన పనులు పూర్తి చేయడానికి కూడా ప్రస్తుత ప్రభుత్వం చేతకాకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాజకీయ నాటకాలు మానుకోవాలి

- అభివృద్ధిపై మాట్లాడే హక్కు లేదు - కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపిస్తోంది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాటకాలు ఇకనైనా మానుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. జిల్లా




కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, చెరువుకట్టపై నిలబడి మాజీ మంత్రి చేస్తున్న నాటకీయ ప్రదర్శనలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఒకసారి ఎమ్మెల్యేగా, ఐదేళ్లు మంత్రిగా పనిచేసిన సమయంలో మహబూబ్‌నగర్ అభివృద్ధి కోసం ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణానికి విద్యాసంస్థలు, ఐఐఐటీ, ఇంజినీరింగ్ కళాశాలలు తీసుకురావాలని అప్పటి సీఎం కేసీఆర్‌ను ఒక్కసారైనా అడిగారా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై మాట్లాడని వారు ఇప్పుడు కన్నీళ్లు పెట్టుకోవడం రాజకీయ స్వార్థమేనని మండిపడ్డారు. మాజీ మంత్రి పాలన వల్ల అనేక కుటుంబాలు నష్టపోయాయని, ఉద్యమకారుల కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోయాయని జిల్లావాసులకు బాగా తెలుసని అన్నారు. మెయిన్ రోడ్డుపై చిన్న పనులు చేసి పెద్ద అభివృద్ధి చేశామని చెప్పుకోవడం ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు కంకుస్థాపన చేయడం చరిత్రలోనే పెద్ద ముందడుగని అన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూ.603 కోట్లు, శాశ్వత తాగునీటి సరఫరాకు రూ.220 కోట్లు మంజూరు చేయించామని వివరించారు. గత పాలకులు రెండు రోజులకోసారి నీళ్లు ఇచ్చామని చెప్పుకోవడం అసత్యమని, అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వమే రామన్‌పాడ్ ద్వారా నీటి సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. అలాగే 2012లో కోయిల్ సాగర్ నుంచి పట్టణానికి శాశ్వత తాగునీటి పథకాన్ని రూ.80 కోట్ల వ్యయంతో అమలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయలేని వారు ఇప్పుడు భావోద్వేగాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే యెన్నం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు వినోద్ కుమార్, చంద్రకుమార్ గౌడ్, అమరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీ టార్చ్ గుర్తుతో ప్రజల ముందుకు గౌసియా బేగం

- 28వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం
- సమస్యల పరిష్కారమే ధ్యేయం...
- అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా సేవలందిస్తానని హామీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5 : ( ప్రజా జ్యోతి ) మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గౌసియా బేగం ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. భర్త ఎం.డి. జమీల్‌తో పాటు కుటుంబ సభ్యులు, మద్దతుదారులతో కలిసి డివిజన్‌లోని పలు కాలనీలు, వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకుని మద్దతు కోరుతున్నారు. ప్రచారంలో భాగంగా గౌసియా బేగం ప్రజలను నేరుగా కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాల సమస్యలపై స్థానికులు వ్యక్తం చేసిన ఆవేదనలను శ్రద్ధగా విన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గుర్తైన 'బ్యాటరీ టార్చ్' గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని 28వ డివిజన్ ఓటర్లను కోరారు. గెలిస్తే ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి కార్పొరేటర్‌గా పనిచేస్తూ



డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎం.డి. జమీల్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే తమ బలం అని, డివిజన్ అభివృద్ధి కోసం నిజాయితీతో సేవ చేయాలనే సంకల్పంతోనే గౌసియా బేగం ఎన్నికల బరిలో నిలిచారని తెలిపారు. ప్రజల మద్దతుతో విజయం సాధిస్తే 28వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని అన్నారు. ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని ప్రచార బృందం వెల్లడించింది. ప్రజల మధ్యే ఉండి ప్రచారం నిర్వహిస్తున్న గౌసియా బేగం తీరు డివిజన్‌లో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## శాంతి భద్రతల పరిరక్షణకై ఫ్లాగ్ మార్చ్

-ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలి:సిఐ రాంలాల్ రాథోడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి): జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మఖ్తల్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా, ప్రజలు ఎలాంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భద్రతా భరోసా కల్పించే ఉద్దేశంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని మఖ్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. గురువారం సాయంత్రం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో సర్కిల్ పోలీసులు, టి ఎస్ ఎస్ సి బెటాలియన్ల పోలీసులతో కలిసి భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్ మక్తల్ పోలీస్ స్టేషన్ నుండి అజాద్ నగర్ చౌక్ యాదవ్ నగర్,గుంతల గేరి,మారుతి నగర్, నేతాజీ నగర్,నారాయణపేట





రోడ్డు,సంగంబండ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్ వరకు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మఖ్తల్ సీఐ రాంలాల్ రాథోడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు, ఎన్నికల సమయంలో ఎవరూ చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజల్లో నమ్మకం, భద్రతా భావం పెరుగుతుందని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని సిఐ స్పష్టం చేశారు. ఈ ఫ్లగ్ మార్చ్ లో ఎస్ఐ లు భాగ్య లక్ష్మి రెడ్డి, ఎస్ఎం నవీద్,అశోక్ బాబు,రమేష్,రేవతి, మక్తల్ పోలీసులు,ఎస్ఎస్ సి బెటాలియన్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా సేవ చేస్తా.!

28వ డివిజన్‌లో అయేషా తహేసిన్ ఇంటింటి ప్రచారం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5 : ( ప్రజా జ్యోతి ) మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న అయేషా తహేసిన్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె భర్త ఎం.డి. ఇర్షద్, కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి డివిజన్‌లోని పలు కాలనీలు, వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుసుకుంటూ మద్దతు



కోరుతున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలపై స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శ్రద్ధగా విన్నారు. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అయేషా తహేసిన్ మాట్లాడుతూ పార్టీల రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమం, డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గుర్తైన 'గ్యాస్ స్టవ్' గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. గెలిస్తే ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా పనిచేస్తూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని చెప్పారు. ఎం.డి. ఇర్షద్ మాట్లాడుతూ ప్రజల నమ్మకమే తమకు ప్రధాన బలమని, నిజాయితీతో సేవ చేయాలనే ఉద్దేశంతోనే అయేషా తహేసిన్ ఎన్నికల బరిలో నిలిచారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తే 28వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రజల మధ్యే ఉండి ప్రచారం నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రచారానికి ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని, గ్యాస్ స్టవ్ గుర్తుకు మద్దతు పెరుగుతోందని ప్రచార బృందం వెల్లడించింది.

## 10వ తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాణించాలి

- ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యం : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి బ్యూరో ) : పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివి, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం అంబేద్కర్ కళాభవన్‌లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సి సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల కోసం నిర్వహించిన వార్షిక పరీక్షలపై ప్రేరణ, అవగాహన తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పరీక్షలంటే భయం సహజమేనని, అయితే భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఆత్మవిశ్వాసంతో, క్రమబద్ధంగా చదివితే ఎస్ఎస్సీ పరీక్షలను సులభంగా ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు.
కేవలం పాస్ కావడం లక్ష్యంగా కాకుండా అత్యధిక మార్కులు సాధించాలనే ధ్యేయంతో చదవాలని సూచించారు. ఈ కీలక సమయంలో సమయాన్ని వృథా చేయకుండా ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గణితం, ఫిజిక్స్, హిందీ వంటి కఠినమైన సబ్జెక్టులను ప్రణాళికతో చదవాలని, మాక్ టెస్టులు, ప్రాక్టీస్ పేపర్లు సాధన చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. హిందీ నేర్చుకోవడం కష్టం కాదని, నిరంతర అభ్యాసంతో సులభంగా సాధ్యమని పేర్కొన్నారు. మాతృభాషపై పట్టు ఉన్నవారు ఇతర భాషలను కూడా నేర్చుకోవచ్చని తెలిపారు. తాను కూడా స్పానిష్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి కలిగి ఉన్నానని ఉదాహరణగా చెప్పారు. మొబైల్ ఫోన్లలో రీల్స్, వినోదాలకు సమయం వృథా చేయకుండా చదువుకు ఉపయోగపడే యాప్‌లను వినియోగించాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.
మంచి పోషకాహారం తీసుకోవడం, మధ్య మధ్యలో విరామం తీసుకోవడం, శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని చెప్పారు. పరీక్షల సమయంలో ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి తెలిసిన ప్రశ్నలను ముందుగా రాయాలని, దీంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి సునీత, సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సుదర్శన్, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# 3వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

• సృజన సుమంత్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- మాజీ చల్లా ధర్మారెడ్డి



**పరకాల, ఫిబ్రవరి 5: (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 3వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి పంచగిరి సృజన సుమంత్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి సృజన సుమంత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. పరకాల పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పాలనలో పరకాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని ధర్మారెడ్డి తెలిపారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవకుడిగా వచ్చాను.. అభివృద్ధే లక్ష్యం - పూర్ణ చారి



**పరకాల, ఫిబ్రవరి 05, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణంలోని 9వ వార్డు బీజేపీ అభ్యర్థి, తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి గురువారం తొమ్మిదవ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ అక్కున చేర్చుకున్నారు. కాలనీ కోసం చేసిన సేవలకు మద్దతు గతంలో కాలనీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన పూర్ణచారిని గుర్తు చేసుకుంటూ, ఎంతమంది వచ్చినా పూర్ణ చారికే మా ఓటు అంటూ ప్రజలు ఆశీర్వదించారు. కాలనీ ప్రజల ఆదరణతో ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పూర్ణ చారి మాట్లాడుతూ తాను రాజకీయాల కోసం కాకుండా కాలనీ సేవకుడిగా వస్తున్నానని తెలిపారు. గతంలో ప్రజల ఆశీర్వాదంతో కౌన్సిలర్‌గా గెలిచి సేవ చేశానని, ఈసారి కూడా ఆశీర్వదిస్తే 9వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## 5,6 వార్డులలో జోరుగా ప్రచార నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5,6 వార్డులలో ప్రచారం నిర్వహించినా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి (కందిగొండ) బుడిగొండా సంధ్యారాణి శ్రీనివాస్ కారు గుర్తుకు,6 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 5,6 వార్డుల ప్రజలు చేసినా త్యాగం వలన మెడికల్ కళాశాల నిర్మించడం జరిగింది. స్థానిక యువకులకు,రైతులకు మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఇవ్వాలని నేను కండిషన్ పెట్టాను, కానీ కాంగ్రెస్ నాయకులు బయటి వారికి ఉద్యోగాలను అమ్ముకుంటున్నారు. సర్వాపురం ప్రజలు ఎల్లపుడు కారు గుర్తుకు ఓటువేసి మద్దతుగా ఉన్నారు, 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో వార్డు సభ్యులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికలలో కూడా సంపూర్ణ మద్దతు తెలపడం సంతోషంగా ఉన్నది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్లు,వార్డు అధ్యక్షులు,వార్డు ఇంచార్జులు,మహిళలు యువకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## నర్సింగపురం గ్రామానికి రేషన్ షాపు, సబ్ సెంటర్ కేటాయించాలి



**నర్సంపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మండలం ఇటకాలపల్లి గ్రామంలో నర్సింగాపురం మహిళలు గ్రామస్తుల ఆధ్వర్యంలో నర్సింగాపురం గ్రామానికి రేషన్ షాప్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇటుకలపల్లి రేషన్ షాపు ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. గతంలో నుండి నర్సింగాపురం గ్రామస్తులు రెండు కిలోమీటర్ల దూరంలో గల ఇటకాలపల్లి రేషన్ షాప్ యందు రేషన్ బియ్యం తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే వృద్ధులు ఒంటరి మహిళలు ఉండడంతో బియ్యం మోసుకొని రావడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. నర్సింగాపురం గ్రామంలో 196 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా వృద్ధులు మహిళల ఇబ్బందిని గుర్తించి ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నర్సింగాపురం గ్రామానికి రేషన్ షాప్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇటుకలపల్లి గ్రామపంచాయతీ 9వ, 10వ వార్డు మెంబర్లు ఈర్ల అనిల్ కుమార్, లింగదారి శంకర్ మరియు ఇటకాలపల్లి మాజీ ఉపసర్పంచ్ మాలగాని రాజు గ్రామ పెద్దలు గొర్రె మొగిలి, నూకల మరి సంపత్,మహేంద్ర చారి, భూసాని జితేందర్ బాలాజీ లావుడియా, మొగిలి,మహిళలు గొర్రె చంద్రకళ, మాలగాని ఉమా, గొర్రె మణెమ్మ, భర్తీపాక రాజక్క, అజ్మీర్ లలిత, భూసాని విజయ, గొర్రె రాణి, గొర్రె సుమలత, భూసాని విజయ, వాంకుదత్ శ్యామల, నూకల మరి అమరావతి, పి సుగుణ గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వేంద్రియాణాం నయనం ప్రధానం






**తిరుమలగిరిలో ఉచిత కంటి వైద్య శిబిరం**

**ఆత్మకూరు / తిరుమలగిరి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** తిరుమలగిరి గ్రామ పంచాయతీ పరిధిలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ పరకాల నియోజకవర్గం అధ్యక్షులు, మాజీ పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించటం జరుగుతోందన్నారు. మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైనది కంటి చూపు అని, "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అని పెద్దలు చెప్పారన్నారు. వృద్ధులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్ మాట్లాడుతూ.. వృద్ధులు, విద్యార్థులు కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయరాదన్నారు. శిబిరానికి వచ్చిన వారికి ఉచిత పరీక్షలతో పాటు కంటి అద్దాలపై రాయితీ, అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్సలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్, నాయకులు పరికిరాల వాసు, అలవాల రవి, చందర్ పాల్గొన్నారు. అలాగే వాసన్ ఐ కేర్ సిబ్బంది అనిశెట్టి చేతన్ కుమార్, వినయ్, లావణ్య సేవలందించారు.

# విధులు సక్రమంగా నిర్వహించట్లేదని పంచాయితీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు





• తక్కల్లప్పాడు సర్పంచ్ ఫిర్యాదు
• గ్రామంలో నిలిచిపోయిన చెత్త సేకరణ

**దామెర, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** తక్కల్లప్పాడు గ్రామ పంచాయితీ కార్యదర్శి ధర్మారెడ్డి విధులు సక్రమంగా నిర్వహించడంలేదని ఆరోపిస్తూ తక్కల్లప్పాడు గ్రామ సర్పంచ్ దాడి వసంత రమేష్ జిల్లా కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, అభివృద్ధి పనులు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పంచాయితీ కార్యదర్శి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న కార్యదర్శిని తొలగించి నూతన కార్యదర్శికి బాధ్యతలు ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామంలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమల బెడద పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వెంటనే సంబంధిత అధికారుల ద్వారా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కలెక్టర్‌ను కోరారు. గ్రామ అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తక్కల్లప్పాడు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా పంచాయితీ కార్యదర్శికి ఇంచార్జ్‌గా అదనపు బాధ్యతలు ఇవ్వటం కారణంగానే నిర్లక్ష్యం చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో చెత్త సేకరణలో జాప్యంపై వివరణ కోసం ఎంపివో రంగాచారికి ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

# భూమి పట్టా కానీ రైతుల పరిస్థితి ఏంటి..?

- పట్టా పాస్ బుక్ లేని రైతులకు తక్షణమే యూరియా అందజేయాలి
- బిజెపి మండల అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** పట్టా పాస్ బుక్ లేని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికే యూరియా కొరతతో అల్లాడుతున్న రైతులకు యూరియా యాప్ మరో తలనొప్పిగా మారిందని హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పట్టా పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్న రైతులను దృష్టిలో పెట్టుకోకుండా యూరియా పంపిణీలో నిబంధనలు విధించడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా యాప్ లో నమోదు సమస్యలు సాంకేతిక లోపాల కారణంగా రైతులు గంటల తరబడి సహకార కేంద్రాల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టా ఉన్నా లేకపోయినా పంటలు పండించే ప్రతి రైతుకు ఎలాంటి అడ్డంకులు నిబంధనలు లేకుండా సకాలంలో యూరియా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో రైతుల వివరాలు నమోదు చేసి పాసుబుక్ లేని రైతులకు యూరియా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు పంట వేసే సమయంలో ఎరువులు దొరకకపోతే తీవ్ర నష్టం జరుగుతుందని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ హెచ్చరించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని తెలిపారు.

# శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉత్తరాషాడ పాల్గొన దివ్య పడిపూజ మహోత్సవం





**నర్సంపేట ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో 12వ ఉత్తరాషాడ నక్షత్ర దివ్య పడిపూజ మహోత్సవం ఏర్పాటు చేయగా మాదాపూరం చంద్ర శేఖరం రాజ్యలక్ష్మి,స్వామి శెట్టి శ్రీదేవి ప్రభాకర్ దంపతులు దివ్య పడిపూజ మహోత్సవ బాధ్యులుగా పాల్గొనగా పూజ నిర్వహణ దేవాలయ అర్చకులు ఫ్రాన్స్ దుబేది బృందం ఆలయ గురుస్వాములు స్వామివారి పూజలో అలంకరణలు చేయగా ప్రధాన జ్యోతులు వెలిగిస్తూ 18 మెట్లపై కొబ్బరికాయలు, పూలు పండ్లు వస్త్రాలచే అలంకరణ చేయగా కలుష పూజలో గౌరమ్మ అలంకరణ చేసి గంగా పూజలో 18 కలశాలపై వినాయకుని పూజతో మొదలుకొని తాంత్రియ పద్ధతి విధానంలో పూజలు కొనసాగగా భక్తుల సందడితో అయ్యప్ప స్వామి శరణ కీర్తనలుచే ఆలయం కిక్కిరిసిపోగా భక్తులు శిరస్సుపై కలశాలు ధరించి అయ్యప్ప స్వామి పంచ లోహ విగ్రహానికి అభిషేకాలు చేస్తూ పంచామృత అభిషేకం తేనె పాలు పెరుగు అటుకులు బెల్లం పలు రకాల పండ్లతో పంచామృతం కనకాభిషేకంతో చందనం విభూది అఖండ చేతులతో పలక సేవ కొనసాగుతూ నూతన వస్త్ర అలంకరణ ప్రియుడిగా చేయగా భక్తులు ఆనందోత్సవాలతో పడిపూజ వైభవంగా సాగుతూ నైవేద్య రూపంలో అన్నము, నాలుగు రకాల కూరగాయల భోజనం పాపడు తీయని మిఠాయిలతో స్వామివారికి నైవేద్యం సమర్పించగా భక్తులు మహా అన్న ప్రసాద వితరణ స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణ బాధ్యులు ముత్యాల మౌనిక హర్షవర్ధన్ పెళ్లిరోజు సందర్భంగా అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి వంగేటి గోవర్ధన్, ఇరుకుల్ల వీరలింగం,బండారుపల్లి చెంచారావు, ఆకుల ప్రభాకర్, మల్యాల రాజు, రాజేష్, సురేష్, రవి, ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతి బీజేపీతోనే పురోగతి

- నర్సంపేట మున్సిపాలిటీలో బిజెపి జోరుగా ఎన్నికల ప్రచారం.
- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్





**నర్సంపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ పలు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 2, 19, 20, 21, 22, 23, 24వ వార్డుల్లో స్థానిక కార్యకర్తలు, నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మైస శోభన్, సూత్రపు సరిత, పుష్ప, బాల్నే శైలజ జగన్ కోమండ్ల సప్తగిరి, గూడూరు సందీప్ గార్లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్. బీజేపీ అభ్యర్థుల మద్దతుగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలతో మున్సిపాలిటీ పరిధిలోని ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేసి ఓటర్లను వారి యొక్క అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపించగలరని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రబారి శ్రీమతి రావు పద్మ, బిజెపి రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ జిల్లా మండల నాయకులు స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీప్తి రాకేష్ రావు సుడిగాలి పర్యటన



**పరకాల, ఫిబ్రవరి 05, (ప్రజా జ్యోతి) :** 14వ వార్డ్ లో ప్రతి గల్లీ,గల్లీల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొక్కిరాల దీప్తి,రాకేష్ రావు గెలుపే లక్షంగా వార్డ్ లో సుడిగాలి పర్యటనలో భాగంగా ఇంటింటి ప్రచారంలో వార్డ్ ప్రజలు,ఆప్యాయతో ఆశీర్వదించి,మంగళరాతితో మద్దతు స్వాగతించిన వార్డ్ ప్రజలు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి ఎండీ జాకిర్ అలీ, మాజీ ఎంపీటీసీ పాడి నవతా భగవాన్ రెడ్డి, వార్డ్ అధ్యక్షులు బండి వెంకటేష్, పట్టణ అధికార ప్రతినిధి మాక్స్ ద్ అలీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ బియా బాని,జలా రవీందర్ రెడ్డి, ఎండీ కాజా, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి నాగరాజు, మంజూర్ అలీ, ఖలీం, మహిళ నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 4వ డివిజన్‌లో బీజేపీ జోరు

- పుల్ల స్వరూప గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం



**పరకాల, ఫిబ్రవరి 04, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపల్ ఎన్నికల్లో 4వ డివిజన్ కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పుల్ల స్వరూపకు మద్దతుగా ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. నాలుగో డివిజన్ ఇంచార్జి, జిల్లా కోశాధికారి ఎర్ర రామన్నతో పాటు ఆ డివిజన్‌కు చెందిన బూత్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని పేర్కొంటూ, అభివృద్ధి కొనసాగాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పుల్ల స్వరూపను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో పుల్ల రాజు, సాంబయ్య, ఈశ్వర్, అభిరామ్, లత, దీప, సుజాతతో పాటు వార్డు ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# కరాటేతో ఆత్మస్థైర్యం

• జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఇద్దరు ఎంపిక
• ఎస్సై రాజ్‌కుమార్, ఏఎంఓ శ్యామ్‌సుందర్‌రెడ్డి



**ఏటూరునాగారం ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి :** కరాటేతో బాలికలకు ఆత్మస్థైర్యం పెరుగుతుందని ఎస్సై రాజ్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ మానిటరింగ్ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ స్థాయిక కరాటే పోటీలకు ఎంపికైన ఏటూరునాగారం జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న అలువాల విష్ణుశ్రీ, తొమ్మిదవ తరగతి చదువుతున్న వసంత విశాలను ఎస్సై, ఎంపీడీఓ, ఎంఈఓలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయిక కరాటే ఛాంపియన్ పోటీలు జరగగా అందులో ఏటూరునాగారం చెందిన విష్ణుశ్రీ గోల్డ్‌మెడల్, వసంత విశాల్ గోల్డ్‌మెడల్ సాధించారన్నారు. వారిని తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. నేటి సమాజంలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ప్రతి ఒక్క బాలికకు కరాటే, కుంగ్‌ఫూ, బాక్సింగ్ వంటివి నేర్పించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. విద్యార్థులను ఉన్నత చదువులకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఏకాగ్రత, క్రమశిక్షణతో ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా నడుచుకోవాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని కోరారు. ఎవరైనా పాఠశాలలో ఆకతాయి వేషాలు వేస్తే వారికి సరైన పద్ధతిలో చర్యలుంటాయన్నారు. కార్యక్రమంలో డీటీ రాహుల్, వార్డు సభ్యులు రాజు, మధు, రామకష్ట, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఈఓ కొయ్యడ మల్లయ్య, హెచ్ఎం సాంబశివరావు, కరాటే మాస్టర్లు అబ్బు, హుస్సేన్, అథ్లెటిక్స్ కోచ్ కరిష్మా, పీఈటీలు రవి, వెంకన్న, రమేష్, స్వరూప, పద్మశ్రీ, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పోతం శెట్టి మంజులకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించిన కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఫర్హీన్ ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్

భువనగిరి,ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి) భువనగిరి మున్సిపాలిటీ లోని 29వ వార్డు ను అభివృద్ధి పథం లో నడిపించిన మాజీ మున్సి పాలిటీ,చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు సతీమణి,మాజీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల,గెలుపు లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఫర్హీన్,ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్ లు తన సంపూర్ణ మద్దతు ప్రకటించి ఎన్నికల ప్రచారం నిర్వహించ దం జరిగింది.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రజాపాలన లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్, రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్సు,ప్రయాణం,రైతులకు రుణమాఫీ, ఆరోగ్య శ్రీ డబ్బులు 10లక్షలు రెట్టింపు, ప్రజలకు సన్న బియ్యం పంపిణి,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు5లక్షల ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అన్నారు.29వ వార్డు మైనారిటీ లు మరియు ఇతర వర్గాల వారు మళ్ళీ మన కౌన్సిలర్ గా పోతంశెట్టి మంజులను గెలిపించుకొని ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుకుం దామని అన్నారు.అందరు కూడా చెయ్యి గుర్తు సిరియల్ నెంబర్ 2 పై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బురాన్ షరీఫ్ ఆసిమ్ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21,వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాహేలా అంజుమ్ రహీం ముతహర్ మసూద్

వార్డు ను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తాను

భువనగిరి,ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి) భువనగిరి,మున్సిపాలిటీ పరిధిలో ని,21వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న విద్యావంతురాలు రాహేలా అంజు రహీం ముతహర్,మసూద్.ఎన్నికల ప్రచారం లో భాగం గా ఓటర్లను కలిసి తమకు ఓట్లు వేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లా



డుతూ,21వ వార్డులో ఎవ్వరికి,ఎటువంటి ఆపద వచ్చిన ముందుండి వారికి అండగా నిలబడ్డాను.గడప గడప కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం లో కృషి చేశాను.ఇక్కడే పుట్టి మీమధ్య లోనే బ్రతికిన వార్డు ప్రజల మదతుతో,ఓటరు మహాశాయుల దీవెనలతో గతం లో కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోయాను.అదే విధంగా,నేను పీజీ వరకు చదువుకున్న విద్యావంతు రాలిని వార్డులో సమస్య లు తెలిసిన దానిని,కావున వార్డు లో ఉన్న యువత పెద్ద మనుషులు అక్క చెల్లెళ్లు యువత ఆలోచించి, 21వ వార్డు కౌన్సిలర్ గా ఉంగరం గుర్తు సీరియల్ నెంబర్ ★4 పై ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

## అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం... ఆశీర్వదించండి

- 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి): మున్సిపాలిటీలోని 2వ వార్డు సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి అన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను కోరారు.



గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో ఆయన ఇంటింటా తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండమడుగు ఎల్లస్వామి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగు తున్నాయని తెలిపారు. తాను కౌన్సిలర్‌గా గెలిస్తే 2వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, హస్తం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తాం

- 13వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చింతకింది శ్వేత కిరణ్

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 05, (ప్రజా జ్యోతి): కారు గుర్తుపై ఓటు వేసి ఒకసారి ఆశీర్వదిస్తే 13వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చింతకింది శ్వేత కిరణ్ అన్నారు.



గురువారం రోజున 13వార్డులో ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ప్రతి సమస్యను తన సమస్యగా భావించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గత పది ఏళ్లలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వార్డు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం: తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తుంగతుర్తి, ఫిబ్రవరి 5,(ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్,13 వార్డు





ఎన్నికల ఇన్చార్జి గుడిపాటి సైదులు స్పష్టం చేశారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుమలగిరి పట్టణంలోని 13 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కందుకూరి శారద నాగార్జున కు మద్దతుగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ... గ్రామాల్లో, మున్సిపాలిటీలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుతో పేదలు, బడుగు-బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనస భ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో అర్హులైన పేద కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలు అందజేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘం గ్రూపులకే కాకుండా, పట్టణాల్లోని మహిళలకు కూడా ఆర్థికంగా స్వావలంబన అందించేందుకు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సామెల్ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం తో పాటు మౌలిక వసతులు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, కందుకూరి శారద నాగార్జునను భారీ మెజార్టీతో గెలిపించా లని విజ్ఞప్తి చేశారు.

# ఆలేరులో జోరుగా ఎన్నికల ప్రచారం

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు ఫిబ్రవరి 5( ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో మొత్తం 12 సీట్లకు 12 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకుంటుదాని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జోరుగా ఎన్నికల ప్రచారం 2,3,4,5,6,7, వార్డులలో నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం గడపగడపకు వారు తిరుగుతూ ప్రజల ను ఓట్లను అడుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంద న్నారు. ప్రధానంగా రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తూ సాగుకు అవసరమైన ఆర్థిక భద్రతను కల్పిస్తుంది అన్నారు. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రవేశపెట్టి వారి దైవందిన ఖర్చులను తగ్గించింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పేద కుటుంబాలకు ఉపశమానం కలిగించేలా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తూ గృహ వేయాలని తగ్గిస్తుంది అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వ



శాఖలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టిందన్నారు. విద్యా వైద్యం రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలు ఆస్పత్రులను బలోపితం చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అలాగే దళితులు బీసీలు ఎస్టీలు మైనార్టీల సంక్షేమ కోసం ప్రత్యేక కథనాలు అమలు చేస్తూ అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. మున్సిపాలిటీలో రహదారులు తాగునీరు విద్యుత్ డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బీర్ల శంకర్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు గిరి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్, పిక్క శ్రీనివాస్, జూకంటి రమేష్, పోరెలా సతీష్, సాగర్ రెడ్డి, ఎగ్గీ శ్రీశైలం, దూసరి మురళి, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి) : కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 10 జాతీయ కార్మిక



సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఈరోజు నార్కెట్ పల్లి మండల కేంద్రంలో తాపీ మేస్త్రిల ఆధ్వర్యంలో కరపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమ త్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విబ్జీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

ఈ సమావేశంలో తాపీ మేస్త్రీ సంఘం మండల అధ్యక్షుడు మంద ఎల్లయ్య కార్యదర్శి బొల్లెద్దు సైదులు కుక్కల వెంకన్న మంద వెంకటేశ్వర్లు చిరుమర్తి లింగస్వామి ముత్యాలు లింగస్వామి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సరగడ రాజ్యలక్ష్మి అమర్ చెయ్యి గుర్తు సీరియల్ నెంబర్

2పై ఓట్లు వేసి గెలిపించండి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి) భువనగిరి మున్సిపాలిటీ,34 వార్డు కాంగ్రెస్,పార్టీ అభ్యర్థి సరగడ రాజ్యలక్ష్మి అమర్ ని గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించి అనంతరం రోడ్ షో లో పాల్గొని కిసాన్ నగర్ కార్నర్ మీటింగ్లో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని వారికి ఉచితంగా 5,లక్షలు అందజేస్తుందని ప్రజలకు సన్న బియ్యం ఇస్తుందని.200యూనిట్లు ఉచిత కరెంట్ ఇస్తుందని తెలిపారు.అదే విధంగా ఆరోగ్య శ్రీ,5, లక్షల నుండి 10,లక్షల వరకు పెంచిందని అన్నారు.అలాగే మహిళల కు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని అన్నారు. పేద ప్రజల కోసమే పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు మైనారిటీ వర్గాల అభివృద్ధి సంక్షేమ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న సంక్షేమపథకాలను చూసి,మరియు అనునిత్యం 34,వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్న రాజ్యలక్ష్మి,అమర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని



కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేస్ మార్కెట్ చైర్మన్ రేఖ బాబు రావు,సత్యనారాయణ మాజీ మార్కెట్ చైర్మన్ ప్రమోద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

సకాలంలో గుర్తిస్తే కుష్టు వ్యాధికి పూర్తిగా చికిత్స - డా. ప్రవీణ్ కుమార్



గుండాల, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి): గుండాల మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా ప్రవీణ్ కుమార్ తెలిపారు. శరీరంపై ఎర్రని మచ్చలు కనిపించడం, స్పర్శ తెలియకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ప్రారంభ దశలో గుర్తించి చికిత్స పొందితే కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని స్పష్టం చేశారు.బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండాల గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, పాచిల్ల గ్రామ సర్పంచ్ అల్లంశెట్టి మహేష్, పాఠశాల ప్రిన్సిపాల్ రాము కుష్టు వ్యాధి నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా న్యూక్లియస్ టీం సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థి యాదగిరిని గెలిపించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) పోచంపల్లి మున్సిపాలిటీ 4వ వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరిని సుత్తి–కొడవలి–నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించా




లని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా పిలుపునిచ్చారు. గురువారం 4వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం, కూలి రేట్ల పెంపు, ఉపాధి హామీ పథకం కోసం సిపిఎం నిరంతరం పోరాడిందని తెలిపారు. వార్డు అభివృద్ధిని పట్టించుకోని ఇతర పార్టీలకు భిన్నంగా ప్రజల పక్షాన పోరాడుతున్న యాదగిరిని అన్ని వర్గాల ప్రజలు గెలిపించాలని కోరారు.

## చింతకింది మురళిని గెలిపించాలి

రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి

ఆలేరు ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని ఐదో వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న చింతకింది మురళిని



అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహిళా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఇంటింటికి ఓట్లు అడిగే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ నీతి నిజాయితీగ ఉండే వ్యక్తి మురళి అన్నారు. ఆలేరు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. అందుకు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, పావని, ఎమ్మెస్ విజయకుమార్, సలీం, సిద్ధులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మఒడి పథకం గర్భిణిలకు వరంగా మారింది: బి. శివ

నిడమానూరు, ఫిబ్రవరి 05(ప్రజాజ్యోతి): అమ్మఒడి పథకం గర్భిణిలకు వరంగా మారిందని పైలెట్ శివ




అన్నారు. గురువారం మాతా శిశు మరణాల రేటు తగ్గించడం కొసం తల్లి బిడ్డ ఆరోగ్యానికి అమ్మ ఒడి 102 సేవలు అందించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు అమ్మఒడి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గర్భిణీలు 102 కి కాల్ చేస్తే ఇంటి వద్దకే వాహనం వెళ్లి వారిని ఏరియా హాస్పిటల్ లో ప్రాథమిక హెల్త్ సెంటర్లలో తరలిస్తారు. అదేవిధంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తిరిగి అదే వాహనంలో ఇంటి వద్ద దించుతారు.గ్రామస్థాయిలో గర్భిణీలు బాలింతలను ఈ పథకంపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఈఎంఈ భాష ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ సలీం ,తదితరులు ,పాల్గొన్నారు.

## వెల్మజాలలో పులి అడుగులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ సూచన

వెల్మజాలలో పులి కలకలం భయాందోళనలో రైతులు

గుండాల, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి): గుండాల మండలం వెల్మజాల గ్రామంలో పులి అడుగులు కనిపించడంతో గ్రామ రైతులు ఆందోళనకు గురయ్యారు. పొలంలో గుర్తించిన అడుగులను పరిశీలించిన అటవీ శాఖ అధికారులు అవి పులి అడుగు లేనని నిర్ధారించారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్





మాట్లాడుతూ గ్రామ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులను గ్రామ పరిధిలోనే ఉంచాలని, ముఖ్యంగా రాత్రి సమయంలో పొలాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పశువులను గ్రామ పరిధిలోనే ఉంచాలని, రాత్రి సమయంలో పొలాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారాలు తెలిపారు.ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ కవిత శ్రీనివాస్, కురుమిళ్ళ నవీన్, చర్చి ఫాదర్ జాన్ క్రిస్టఫర్, వార్డు సభ్యురాలు మంజుల అశోక్, రైతులు జోలం పాండు, నోముల నరసయ్య తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎస్సీ కాలనీ గన్నారం గ్రామంలో భూ వివాదం ఉద్రిక్తత

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి 5** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీకి చెందిన భూమి వివాదం జీవ ఉద్రికతకు దారితీస్తుంది గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 856/9 గల భూమిని గత 50 సంవత్సరాలుగా ఎస్సీ మాదిగ కులానికి చెందిన కుటుంబాలు కబ్జాలో ఉంటూ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు బాధితులు తెలిపారు. ఆ భూమిలో వారు బోరు వేసి చెట్లు నాటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించగా వీడిసి గ్రామ అభివృద్ధికి చెందిన కొందరు గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి ఈ క్రమంలో ఎస్సీ కాలనీ వాసులు అడ్డుకొని ఎమ్మార్వో ద్వారా అనుచిత పదాల జ్వాలతో తిట్టించారని బాధితులు వాపోయారు. అంతేకాక ఆ భూములు అడుగు పెట్టితే సరైన గుణపాఠం నేర్పుతామని అంటూ ప్రాణహాని మాకు ఉందని ఎస్సీ కాలనీవాసులు వాపోతున్నారు అంతేగాక ఆ భూమిలో అడుగు పెడితే సరైన గుణపాఠం నేర్తాం అంటూ ప్రాణహాని బెదిరింపులు చేస్తున్నారని వారు తెలిపారు వీడిసి మద్దతుతో సర్పంచ్ సహా కొందూరు వ్యక్తులు తమపై ఒత్తిడి చేస్తున్నారని దీంతో ఎస్సీ కాలనీవాసులు బయోగ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని మేఘత 50 సంవత్సరాల నుండి చేసుకుంటున్న ఆ భూమిని మాకు ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అధ్యక్షులు డి మహేష్ పెద్దమనుషులు నర్సింలు జి సాయిలు మాణిక్యం కుల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## కొత్త కోరుట్ల తండాలో రేషన్ షాప్ ప్రారంభోత్సవం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి5** ఇందల్వాయి మండలంలోని కొత్త కోరుట్ల తాండల నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాప్ ను గ్రామ సర్పంచ్ లక్ష్మి వెంకట్రావు ఉప సర్పంచ్ సాయికుమార్ చేతులమీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో అనంతరావు రెవెన్యూ అధికారి గంగా ప్రసాద్ జిపిఓ పంచాయతీ సెక్రెటరీ గ్రామ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష వెంకట్రావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిత్యవసర సరుకులు స్వల్పంగా అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమైన తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాల కృషి చేస్తామని అన్నారు. ఎంపీడీవో అనంతరావు మాట్లాడుతూ రేషన్ షాప్, ప్రారంభోత్సవంలో తాండ ప్రజలకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు రెవెన్యూ అధికారికంగా ప్రసాద్ మాట్లాడుతూ రేషన్ పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా నిబంధనల ప్రకారం కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

### పన్ను వసూల్ చేయడంలో
## ముందంజలో ఉన్న రామ్ సాగర్ తండా




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 5** ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి. గ్రామ పరిధిలోని రామ్ సాగర్ తండాలో 100% పన్ను వసూలు చేయడంలో మండలంలోని పన్ను వసూల్ మొదటి గ్రామముగా రామ్ సాగర్ తండా విజయం సాధించడంలో ముందంజ ఉందని చెప్పుకోవచ్చు అనంతరం గ్రామ సర్పంచ్ అనిత సాయి కృష్ణ మాట్లాడుతూ పన్ను వసూల్లో ముందంజలో ఉందని సర్పంచ్ అన్నారు. 100% టాక్స్ కలెక్షన్ లో ఉత్తమ తాండగా నిలుస్తుందని గ్రామ సర్పంచ్ అనిత సాయి కృష్ణ తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరి పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగీత సాయి కృష్ణతోపాటు సెక్రెటరీ నాగేష్ రామ్ సాగర్ తండా గణేష్ కారబర్ నరసయ్య తాండ పెద్దలు తండా యువకులు పాల్గొన్నారు

### గడ్కోల్ విద్యార్థిని
## మమతకు అంతర్జాతీయ భరతనాట్య అవకాశం



**నిజామాబాద్ రూరల్: జనవరి, 29 (ప్రజాజ్యోతి)** గడ్కోల్ విద్యార్థిని మమతకు అంతర్జాతీయ భరతనాట్య అవకాశం. సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన బాణావత్ మమత జనవరి 29 ఛత్తీస్గడ్ రాష్ట్రంలో నిర్వహించిన భరతనాట్యం వేడుకల్లో అద్భుతమైన నృత్య ప్రదర్శనతో అంతర్జాతీయ పోటీలకు సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం గడ్కోల్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఎన్సీసీ విద్యార్థినైన మమతకు ప్రత్యేకంగా శిక్షణనిచ్చే గురువు లేకపోయినా, తనకున్న ప్రతిభతో పాటు యూట్యూబ్‌ను ఆధారంగా చేసుకొని భరతనాట్యం అభ్యసించానని ఈ సందర్భంగా ఆమె తెలిపింది. భరతనాట్య కార్యక్రమాల్లో మమత అద్భుతమైన నృత్య ప్రదర్శన కనబరిచి, అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని గ్రామ పెద్దలు అభినందించారు. మమత భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు ఆకారం చూస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద్రలత శంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు తలారి హేమంత్, కోమటి గంగాధర్, భూక్య గంగాధర్, అరిగెల సావిత్రి, బాణావత్ లక్ష్మి, గుద్దేటి లక్ష్మి, సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం చిలుక శ్రీనివాస్తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హిందీ ప్రతిభ పాటవ పరీక్షలో గోగు కార్తీక ప్రథమ స్థానం



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి,5 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన "హిందీ ప్రతిభ పాటవ పరీక్ష (టాలెంట్ టెస్ట్)"లో మండల కేంద్రంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పీ.ఎం.శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఒ కళాశాలకు చెందిన విద్యార్థి గోగు కార్తీక ప్రథమ స్థానంలో నిలిచి ప్రతిభ చాటుకుంది. మొదటి స్థానం సాధించిన కార్తీకను పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు. విద్యార్థులు అన్ని విషయాల్లోనూ ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) రాములు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ గౌడ్, ఉపాధ్యాయురాలు జ్యోతి, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తాడ్ బిలోలి గ్రామన్ని సందర్శించిన డీఎల్పిఓ

**రెంజల్, ఫిబ్రవరి 05(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలం తాడ్ బిలోలీ గ్రామ పంచాయతీని గురువారం బోధన్ డిఎల్పిఓ నాగరాజు సందర్శించి గ్రామ పంచాయతీ సిబ్బంది పనితీరును పరిశీలించి గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు ఎన్నికైన సందర్భంలో మొట్ట మొదటిసారిగా గ్రామ పంచాయతీకి విచ్చేసిన బోధన్ డిఎల్పిఓ నాగరాజును గ్రామ సర్పంచ్ తెలంగాణ శంకర్, ఉప సర్పంచ్ కుద్దూస్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ నాగరాజు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయితీ పాలకవర్గంలో ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తమ సమస్యగా భావించి ఐకమత్యంతో సమస్యలను పరిష్కారం చేపట్టి గ్రామ అభివృద్ధిని మెరుగుపరిచి మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీరు సరఫరా పై దృష్టి సారించి నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని, డ్రైనేజీల పనులు ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా చూడాలని, బోర్ మోటర్లు, వీధి దీపాల పట్ల పరివేక్షణ చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తెలంగాణ శంకర్, ఉప సర్పంచ్ కుద్దూస్, పాలకవర్గ సభ్యులు, ఎంపీఓ రఫిక్ అహ్మద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘువేందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.



## రేషన్ దుకాణం మంజూరు చేయాలనీ ఆర్డీవోకు వినతి



**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి5 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామానికి నూతన రేషన్ దుకాణం మంజూరు చేయాలనీ ఎలారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డికు గురువారం మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. పెద్ద ఆత్మకూర్,చిన్న ఆత్మకూర్ గ్రామాలు కలిపి ఒకటే రేషన్ దుకాణం ఉందని,చిన్న ఆత్మకూర్ గ్రామం నూతనంగా గ్రామా పంచాయతీగా ఏర్పడిందని, గ్రామంలో 620 జనాభా కలిగి ఉన్నామని,ప్రతి నెల ప్రభుత్వం అందించే సరుకులు గ్రామా ప్రజలు ఒక కిలోమీటర్ దూరం ఉన్న ఆత్మకూర్ గ్రామానికి వెళ్లి రేషన్ తీసుకొనే పరిస్థితి నెలకొందని, దీనివల్ల వృద్ధులు, మహిళలు, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామా ప్రజల సౌకర్యార్థం మేరకు గ్రామానికి నూతన రేషన్ దుకాణం మంజూరు చేయాలనీ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆయన వెంట గ్రామా నాయకుడు లచ్చయ్య ఉన్నారు.

## మాజీ ప్రభుత్వ విప్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**కామారెడ్డి రూరల్ జనవరి 05 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామరెడ్డి మండలం గొల్లపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు పాల మల్లేశ్ జీర్ల, శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం వారితో మాట్లాడుతూ రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని ఎక్కడినుండైనా పోటీ చేస్తున్న వారి దగ్గరికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం కొన్ని అనివార్య కారణాల కారణంగా ఇంతకు ముందు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఓటమికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కానీ ఇప్పుడు మాత్రం అందరూ కష్టపడి పని చేయలనికోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపేట్ మాజీ ఎంపిటిసి రాజగౌడ్ ఇస్రోజి వాడి సర్పంచ్ మల్లేశ్, మాజీ సర్పంచ్ రాజు,నాయకులు బాలమల్లు, మల్లేశ్, అభి, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు శక్తివంతమైన ఆయుధం

– పిట్లం ముకుంద్ రెడ్డి కాలనీ వాసుల సహకారంతో 07 సీసీ కెమెరాల ప్రారంభం

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 05. (ప్రజాజ్యోతి)** నేరాల నియంత్రణలోనూ, నిందితులను వేగంగా గుర్తించడంలోనూ సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. తిరుపయ్య తెలిపారు. పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలోని పిట్లం గ్రామంలోని ముకుంద్ రెడ్డి కాలనీ వాసుల సహకారంతో ఏర్పాటు చేసిన 07 అధునాతన సీసీ కెమెరాలను పిట్లం ఎస్ఐ పి. వెంకట్ రావు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, ఇవి 24 గంటల పాటు నిరంతర నిఘాతో ప్రజల భద్రతను బలోపేతం చేస్తాయని అన్నారు. జిల్లాలో నేరాల నివారణకు పోలీసులతో పాటు ప్రజలు భాగస్వాములుగా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ తమ నివాస ప్రాంతాల్లో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పిట్లం గ్రామమే కాకుండా మొత్తం మండలం సీసీ నిఘాలోకి రావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కెమెరాల ద్వారా వచ్చే ఫుటేజ్‌ను పిట్లం పోలీస్ స్టేషన్ నుండే కాకుండా కామారెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండీ పర్యవేక్షిస్తామని, దీనివల్ల నేరస్తులను త్వరితగతిన గుర్తించి పట్టుకోవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ... తెల్లవారుజామున ఇంటి ముందు శుభ్రం చేసే సమయంలో, రోడ్లపై వాకింగ్ చేసే వేళ మహిళలు బంగారు ఆభరణాలు ధరించరాదని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్తులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రత్యేకంగా అభినందించారని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం ఎస్ఐ పి. వెంకట్ రావు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నియంతృత్వమా.. ప్రజాస్వామ్యమా..

- ఉప సర్పంచ్ ఆధిపత్యం
- ప్రోటోకాల్ ఉల్లంఘన
- సర్పంచ్, మండల అధికారులకు సైతం అందని ఆహ్వానం
- ఇందిరమ్మ ఇంటి రిబ్బన్ కట్ చేసిన ఉప సర్పంచ్
- అయినవారికి ఆకుల్లో... కాని వారికి కంచాల్లో... అన్నట్టుగా
- ప్రజాస్వామ్యంలో నియంతృత్వ పోకడలు






**కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు,ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)** ప్రజా శ్రేయస్సుని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మండల స్థాయి నాయకుల అత్యుత్సాహం వల్ల గ్రామ సర్పంచ్ కే,కాకుండా మండల అధికారులకు సైతం అవమానం. భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ చైతన్య రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కొండల్ రెడ్డి ఇరువురు కలిసి రిబ్బన్ కట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై గ్రామ సర్పంచ్ కోడూరి సాయి గౌడ్ మాట్లాడుతూ.... ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకున్న సర్పంచ్ నేను. గ్రామంలోని సమస్యల పరిష్కారం లో భాగంగా ఇటీవల కోతుల దాడితో గాయపడిన వ్యక్తిని దృష్టిలో పెట్టుకొని కోతులను నియంత్రించే కార్యక్రమంలో నిమగ్నమై ఉండగా, నాకు. డి ఎల్ పి ఓ, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ లకు సైతం సమాచారం ఇవ్వకుండా ఇలా చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్,ఫీల్డ్ అసిస్టెంట్లు ఇంటి రిబ్బన్ కట్ చేయడం ప్రోటోకాల్ ఉల్లంఘన లో భాగమేనని వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కోడూరి సాయ గౌడ్, పాలన అధికారులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## జిల్లాలో పర్యటించనున్న ఏపీ డిప్యూటీ సీఎం

– మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఫిబ్రవరి 7న పవన్ కళ్యాణ్ పర్యటన




**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలో ఈనెల 11న జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫిబ్రవరి 7వ తారీఖున జిల్లా లోని మున్సిపాలిటీ వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం వారి తరపున ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున జనసేన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. జనసేన పార్టీ నుండి బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చాడు.

### శ్రీ సేవాలాల్ మహారాజ్
## జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



**సధాశివనగర్ ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)** బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీన సెలవు దినంగా ప్రకటించి అధికారికంగా చేపట్టాలని గోర్ సేనా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దేగావత్ దేవిసింగ్ టరాథోడ్ఊ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ బ్రిటిష్ వారితో పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వ్యక్తి జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని, లేకుంటే బంజారాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

### కామారెడ్డిలో
## బ్యాలెట్ పేపర్ల ముద్రణ పరిశీలన





**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 05. (ప్రజాజ్యోతి)** మున్సిపల్ ఎన్నికలు -- 2026 నిమిత్తం కామారెడ్డిలో జరుగుతున్న బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, సీల్ విధానం, లెక్కింపు, ప్యాకింగ్ ప్రక్రియలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎన్నికల విభాగానికి చెందిన సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ విప్‌కు జన్మదిన శుభాకాంక్షలు

– జిల్లాకు ఐదుసార్లు ఎమ్మెల్యేగా సేవలు
– మండల నాయకులతో పుట్టినరోజు సంబరాలు



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 5 భిక్కనూరు (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం లోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ మాజీ విప్ గంప గోవర్ధన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు ఐదుసార్లు ఎమ్మెల్యేగా సేవలను అందించడంతోపాటు, ప్రభుత్వ విప్ గా ఆయన సేవలు మరువలేనివి. ఈ కార్యక్రమంలో భిక్కనూరు మాజీ సర్పంచ్ తునికి వేణు, బోన్ల సునీల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ విప్ జన్మదిన వేడుకల్లో గోత్రాల

– గంప గోవర్ధన్‌కు శుభాకాంక్షలు
తెలిపిన ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్



**కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన ఎంపీసీ రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్, తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ జన్మదిన సందర్భంగా ఆయన స్వగృహంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోత్రాల మాట్లాడుతూ రానున్న రోజుల్లో కారు జోరందుకోనిందని ఆశాభావం వ్యక్తం చేశాడు.

# ప్రచారం ప్రారంభించిన నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్

- ఇంద్రేశం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం
- అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వినతి
- కాంగ్రెస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు






**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లు కలిసి కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం ఇంద్రేశం మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇద్దరు నేతలు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిదిలో వార్డు నంబర్ 15 బచ్చుగుడా లో కాంగ్రెస్ అభ్యర్థి సరితను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పటాన్ చెరు ప్రాంత అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రత్యేక ప్రణాళిక తో ముందుకు సాగుతుందని తెలిపారు. ఇప్పటికే ఇంద్రేశం మున్సిపాలిటీకి రూ.15 కోట్ల ప్రత్యేక నిధులను అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఆ నిధులతో ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తూ పనులు ప్రారంభిస్తామని వివరించారు. అధికారంలో ఉన్న పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి చెయ్యి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలు పార్టీల నేతలు కరుణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిష్ట రెడ్డి, వెంకట్ రెడ్డి, 40 మంది తదితరులు కాంగ్రెస్ లో చేరారు. వారికి నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థి వనం లతా వెంకటేశం గెలిపించండి

- 10వ వార్డు ప్రచారంలో పద్మ దేవేందర్ రెడ్డి
- నమ్మకాన్ని నిలబెట్టుకుంటా అభ్యర్థి లతా వెంకటేష్




**మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 05:** 10 వార్డు అభ్యర్థి వనం లతా వెంకటేష్ ను ఎన్నికల్లో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి కోరారు. గురువారం అభ్యర్థి లతా వెంకటేష్ తొ కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారంటీ లను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. లత ను గెలిపిస్తే వార్డు అభివృద్ధి చెందుతుందాన్నారు. అభ్యర్థి లత మాట్లాడుతూ తనను గెలిపించండి కాలానిని అభివృద్ధి చేసి చూపిస్తా నని తెలిపారు. పద్మ దేవేందర్ రెడ్డి సూచనలతొ అభివృద్ధి కి బాటలు వేస్తామన్నారు. 10వ వార్డు అభ్యర్థిగా ఎన్నికల్లో విజయం సాధించి పద్మక్కకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని అభ్యర్థి లతా వెంకటేశం తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె పేర్కొన్నారు. గోపాలకృష్ణ, నాయక్, పోచయ్య, నర్సిములు, కృష్ణ, సాయిలు, తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

# కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**జహీరాబాద్, ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి న్యూస్)** ఝురాసంగం గ్రామంలో జహీరాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాణిక్ రావు, గ్రామ పెద్దల సహకారంతో సందర్భంగా నిర్వహించిన గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అంద జేశారు. శాసనసభ్యులు మాణిక్ రావు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ వచ్చే మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆటల వల్ల శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం సామాజిక నైపుణ్యాలు పెంపొందు తాయి ఇవి కండరాల బలం గుండె ఆరోగ్యం మెరుగైన రక్త ప్రసరణను అందిస్తూ ఒత్తిడిని తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే బృంద కృషితో కూడిన ఆటలు యువకుల్లో నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ జట్టుగా పని చేసే నైపుణ్యాన్ని (టీం వర్క్) అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ వినోద బాలరాజ్ ఉప సర్పంచ్ గడ్డం మమత అనిల్ పటేల్ మాజీ ఎంపీపీ సంగమేశ్వర్ తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర్ మాజీ ఎంపీటీసీ సంతోష్ రజిని ప్రియ టౌన్ ప్రెసిడెంట్ ఎజస్ బాబా నాగన్న పటేల్ సర్జన్ నాగేశ్వర్ శీను పటేల్ సద్దాం సజావుద్దీన్ పాల్గొన్నారు.

# యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యములో టాలెంట్ టెస్ట్





**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 05, (ప్రజా జ్యోతి):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను సిద్దిపేట ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించారు. యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడికందుల రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ ఎంఈఓ రాజా ప్రభాకర్ రెడ్డి, యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి ముఖ్య అతిథులుగా హాజరై ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తాటికొండ రవి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థి జీవితంలో కీలకమని, టాలెంట్ టెస్ట్ ద్వారా లోపాలు తెలుసుకొని బోర్డు పరీక్షలకు సిద్ధమవ్వాలని సూచించారు. చదువే భవిష్యత్తుకు పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రవీణ్, హేమంత్, వినయ్, పట్టణ నాయకులు శంకర్, రాజు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## మినీ ప్రయాణ ప్రాంగణం.

# అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న వైనం

- మినీ బస్ స్టాప్ వద్ద పేరుకుపోయిన వ్యర్థాలు
- పట్టనట్లు అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు





**నర్సాపూర్, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)** పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దుతామని, పారిశుద్ధ్యంలో మేటిగా నిలుపుతామని ప్రగల్భాలు పలికే మున్సిపల్ అధికారుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి 765ఊ పై, మెదక్ వెళ్లే మినీ ప్రయాణ ప్రాంగణం ఎదుట దర్శనమిస్తున్న దృశ్యాలే ఇందుకు నిదర్శనం. నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే బస్టాప్ వద్ద చెత్తాచెదారం విచ్చలవిడిగా పేరుకుపోయి ఉన్నా, మున్సిపల్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ మినీ బస్టాప్ వద్ద చెత్త కుప్పలు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. బస్సు కోసం వేచి చూసే ప్రయాణికులు ముక్కు మూసుకొని నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంబంధిత మున్సిపల్ అధికారులు గానీ, పారిశుధ్య కార్మికులు గానీ ఈ ప్రాంతం వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. జాతీయ రహదారిపైనే ఈ స్థాయిలో అశ్రద్ధ వహిస్తే, ఇక అంతర్గత వార్డుల పరిస్థితి ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ఎన్నికల వేళ 'మురికి' రాజకీయం?**

మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైన తరుణంలో ఈ అపరిశుభ్ర వాతావరణం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు నాయకులు ఓట్ల కోసం తిరుగుతుంటే, మరోవైపు ప్రజల ప్రాథమిక సమస్య అయిన పారిశుధ్యాన్ని గాలికొదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. ఈ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని, పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కేతకీ సంగమేశ్వర ఆలయంలో దళారుల దౌర్జన్యం

- అనధికార పూజారుల ఆగడాలు - ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యం - చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ డిమాండ్




**జహీరాబాద్, ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి న్యూస్)** ఝురాసంగం కేతకీ సంగమేశ్వర ఆలయంలో కొంతమంది దళారులు, అనధికార పూజారులు అడ్డగోలుగా వ్యవహరిస్తూ భక్తులను వేధిస్తున్నారని ఝురాసంగం మాజీ ఎంపీటీసీ రజిని ప్రియ సంతోష్ పటేల్ తీవ్రంగా ఆరోపించారు. పూజల పేరుతో భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ, రసీదులు ఇవ్వకుండా ఆలయ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనధికార పూజారులు అభిషేకాలు, అర్చనలు, గుండం పూజలు, వాహన పూజలు, నిత్యాన్నదానం పేరుతో సొమ్ము కాజేస్తూ గుండాయిజానికి పాల్పడుతున్నా ఎండోమెంట్ యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల అండదండలతో వీరు మరింత రెచ్చిపోతున్నారని ఆరోపించారు. గురువారం ఆలయంలో జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గుండం పూజ పేరుతో ఒక అనధికార దళారి పూజారి భక్తుల వద్ద నుంచి రసీదు ఇవ్వకుండా డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందులు కలిగించడంతో, భక్తులు ఆలయ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో చైర్మన్ మరియు అనధికార దళారి పూజారి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇలాంటి అనధికార దళారులు, పూజారులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఆలయంలో పూజలు పూర్తిగా రసీదు విధానంలోనే నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఎండోమెంట్ అధికారులను రజిని ప్రియ సంతోష్ పటేల్ డిమాండ్ చేశారు.

## ఎలక్ట్రిక్ వాహనాలతో

# పెట్రోల్ భారం, వాయు కాలుష్యం తగ్గుతుంది

- సర్పంచ్ నాగరాణి, సీరియల్ నటి నికిత చౌదరి




**ములుగు ,ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి)** ఎలక్ట్రిక్ వాహనాలతో వినియోగదారులకు పెట్రోలు ఆదాతో పాటు వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని సింగన్నగూడ సర్పంచ్ నాగరాణి స్వామి గౌడ్,సీరియల్ నటి నికిత చౌదరి తెలిపారు. గురువారం మండల పరిధిలోని సింగనగూడా గ్రామ సమీపంలో గల ఎలేస్కో ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాల కంపెనీలో హై స్పీడ్ ఇవి వాహనము ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ నాగరాణి స్వామి గౌడ్,సీరియల్ నటి నిఖితా చౌదరీల తోపాటు కంపెనీ ప్రతినిధులు డైరెక్టర్ మనోహర్ జూనియర్,డైరెక్టర్ రౌనక్,మార్కెటింగ్ మేనేజర్ సయ్యద్ ఆజాద్ అలీ పాల్గొని వాహనాన్ని ఆవిష్కరించారు. మార్కెట్లో ప్రజలకు సరసమైన ధరలతో వాహనాలను తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో డీలర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వాహనదారులకు సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేసి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామన్నారు. కొత్త టెక్నాలజీని కనుక్కొని బ్లూటూత్ తో పాటు హై స్పీడ్ వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణ,ఉపసర్పంచ్ చరణ్ పంచాయతీ సెక్రెటరీ సతీష్ రెడ్డి,తెలుగు రాష్ట్రాల డీలర్లు,కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

# రెవెన్యూ రికార్డుల నిర్వహణ పకడ్బందీగా చేయాలి



**సిద్దిపేట, ఫిబ్రవరి 5, (ప్రజాజ్యోతి):** రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు ప్రభుత్వ భూముల పరిరక్షణను సక్రమంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించి భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రభుత్వ భూముల పరిరక్షణపై సమీక్షించారు. తహసీల్దార్ల నుంచి కలెక్టర్ ప్రవేశం పొందడం వరకు ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ పరిపాలనలో పారదర్శకత కోసం భూభారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో పరిశీలనతో ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. అలాగే ఆర్ఓఆర్, 1బి తదితర రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో మేకలు గొర్రెల పిల్లలు మృతి

**కొండపాక, ఫిబ్రవరి 5( ప్రజా జ్యోతి):-** కొండపాక మండలం మర్పడగ గ్రామంలో కుక్కల దాడిలో సుమారు 30 మేకలు, గొర్రెల పిల్లలు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పిండి నారాయణ మేకలు, గొర్రెల పెంపకాన్ని జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నాడు. ప్రతిరోజు మాదిరిగానే ఉదయం కొట్టంలో ఉన్న పిల్లలకు మేత వేసి, పెద్ద జీవాలతో అడవికి వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో ఆయన కుమారుడు స్వామి ఇంటికి వచ్చి చూసేసరికి గొర్రెల కొట్టం వద్ద కుక్కలు సంచరిస్తుండటాన్ని గమనించాడు. అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా, కొట్టంలో ఉన్న సుమారు ముప్పై మేకలు, గొర్రెల పిల్లలు చనిపోయి ఉండటాన్ని చూసి అవాక్కయ్యాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. కుక్కల దాడిలో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు నారాయణ వాపోయాడు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరాడు.



## సనాతన హిందూ ధర్మ జాగృతి పాదయాత్రకు సన్నాహక సమావేశం




**కొమురవెల్లి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):-** సనాతన హిందూ ధర్మ జాగృతి శ్రీ ఆది జగద్గురు రేణుకాచార్య పాదయాత్రలో భాగంగా ఈ నెల 27వ తేదీన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం వద్దకు పాదయాత్ర చేరుకుని, 28వ తేదీన కొలనుపాక పుణ్యక్షేత్రంలో ముగియనున్న నేపథ్యంలో, కొమురవెల్లి దేవాలయం వద్ద గురువారం నాడు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ సద్గురు మహాదేవ స్వామీజీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18 నుండి 28 వరకు జరుగనున్న ఈ పాదయాత్ర, వీరశైవ ధర్మ సంస్థాపకులు శ్రీ ఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సనాతన హిందూ ధర్మం భారతదేశంలో అనాదిగా కొనసాగుతున్న ప్రాచీన ధర్మమని, ప్రపంచంలోనే మొదటి గురువైన ఆది జగద్గురు రేణుకాచార్యులు అన్ని కులమతాలకు ఆదిగురువులని మహాదేవ స్వామీజీ అన్నారు. సోమనాథ స్వయంభూలింగ దర్శనం కోసం కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి గుడిమెట్ గ్రామం (గాంధారి మండలం)తో పాటు కామారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల పరిధిలోని పలు గ్రామాల నుంచి భక్తులు పాదయాత్రగా కొలనుపాక పుణ్యక్షేత్రానికి చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వీరశైవ లింగ బలిజ సమాజం అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, కొమురవెల్లి దేవస్థాన అర్చకులు పడిగన్నగారి ఆంజనేయులు, మహాదేవుని సాంబయ్య, మహాదేవుని మనోహర్, జంగం రేవణ సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డును ఆదర్శవంతంగా మారుస్తా

- ఇంటింటి ప్రచారంలో బాల్ రెడ్డి నీరజ దంపతుల ప్రచారం
- 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి




**తాండూరు ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణం 12 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి దంపతులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇప్పటికే 12వ వార్డులో ఉన్న ప్రతి సమస్య పైన ఓ ప్రణాళిక చేశామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. అదేవిధంగా వార్డులోని ప్రజలందరూ కూడా తమ ఓటు హక్కును వినియోగించుకుని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నీరజారెడ్డిని గెలిపించాలని కోరారు. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు చెప్పిన మాయ మాటలు వినొద్దని సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బాల్రెడ్డి, ఉదయభాస్కర్ రెడ్డి, పలువురు కార్యకర్తలు, మహిళలు, తదితరులు ఉన్నారు.

# పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 05 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం నాడు పరిగిలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్న.ఈ సందర్భంగా మందిపాల్ వెంకట్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్,రాష్ట్ర కార్యదర్శి,ప్రజా నాయకుడు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు శ్రేయస్సు అనునిత్యం కోరుకుంటూ పరిగి ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆయురారోగ్యాలతో చల్లగా ఉంటూ రాబోయే రోజులలో పరిగి గడ్డపైన గులాబీ జెండా ఎగరేసి ఎమ్మెల్యేగా గెలిచి గౌరవ కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని తెలంగాణ రాష్ట్రంలో మహేష్ రెడ్డి మంచి రాజకీయ భవిష్యత్తు ఉండాలని మందిపాల్ వెంకట్ మాట్లాడుతూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోస్గి మొగులయ్య చౌడపూర్,మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్, చొక్కంపేట మాజీ ఎంపీటీసీ వాహబ్,అంబేద్కర్ సంఘాల సభ్యులు శ్రీను,ప్రశాంత్,జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాతో సన్మానించడం జరిగింది.

# ప్రధానోపాధ్యాయుడు జగన్నాథం పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :** అడ్డగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్గోల్ జగన్నాథం గురువారం పదవీ విరమణ చేసిన సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రధానోపాధ్యాయులు జగన్నాథంని ఘనంగా సన్మానించి, గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఆయన అందించిన విశిష్ట సేవలను కొనియాడారు.ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి పునాది వంటిదని పేర్కొన్న ఎమ్మెల్యే, జగన్నాథం శేష జీవితం ఆనందమయంగా, ఆరోగ్యవంతంగా గడవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్ పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్నాథం కి ఘన వీడ్కోలు పలికారు.

# గిరిజనులకు అండగా కాంగ్రెస్

- సీడీగుట్ట తండా చౌక ధార దుకాణం - మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**నందిగామ, ఫిబ్రవరి 05(ప్రజాజ్యోతి) :** గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. నందిగామ మండలం చాకలిదాని గుట్ట తండాలో చౌకదార దుకాణం 2వ సెల్ పాయింట్ ను ఆయన సర్పంచ్ మూడవత్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ దుకాణంతో 200 గిరిజన కుటుంబాలకు లబ్ధి జరుగుతుందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర గౌడ్, పార్టీ మండలం అధ్యక్షుడు జంగ నర్సింహులు, మాజీ వైస్ ఎంపీపీ మంజుల తులసి రాం నాయక్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, బీసీ సేన మండల అధ్యక్షుడు తోట మహేందర్, కుమారస్వామి గౌడ్, కిషన్ నాయక్, జింకల జంగయ్య, చందర్ నాయక్, విజయ్ నాయక్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధపు హామీల కాంగ్రెస్‌ను నమ్మవద్దు

- బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి - డాక్టర్ మెతుకు ఆనంద్





**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ బుధవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 9, 13, 14 వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సాధించిన అభివృద్ధిని కొనసాగించే సామర్థ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కళ్యాణ్ లక్ష్మి పథకం కింద రూ.1,16,000 నగదు సహాయంతో పాటు తులం బంగారం అందజేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడిచినా ఇప్పటికీ ఆ హామీల అమలుకు చర్యలు తీసుకోలేదన్నారు. అదే విధంగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, గ్యాస్ సిలిండర్‌పై రూ.500 సబ్సిడీ, వికలాంగులకు నెలకు రూ.6,000, వృద్ధులకు రూ.4,000 పెన్షన్ అందిస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, అలాగే గత రెండేళ్లుగా కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో వికారాబాద్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**పరిగి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ఈ నెల 7న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గురువారం సభా ప్రాంగణాన్ని అలాగే పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సభ నిర్వహించనున్న స్థలం, ప్రముఖులు కూర్చునే డి-రింగ్ భద్రతా ప్రాంతం, ప్రజలు కూర్చునే విభాగాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, అత్యవసర వాహనాల రాకపోకల మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి రాక కోసం సిద్ధం చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించి, భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సభకు హాజరయ్యే అశేష జనవాహినిని దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, పాదచారుల సౌకర్యాలు, బారికేడింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్స్, అంబులెన్సులు, ఫైర్ సర్వీస్ సిబ్బంది అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బందోబస్తు స్కీమ్‌పై స్థానిక పోలీస్ అధికారులు, ఇతర విభాగాలతో సమీక్ష నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణ, గుంపు నియంత్రణ వంటి అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతి అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయంతో కలసి పని చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా ముగిసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, డిసిఆర్బి డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, ఏ.ఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు తోపాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మైసమ్మ దేవాలయం ప్రాంతంలో రూ.36 లక్షల సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం




**బోయినపల్లి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :** మోండా డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా వెస్ట్ మారేడ్‌పల్లి అల్లాడి పెంటయ్య నగర్ మైసమ్మ దేవాలయం పరిసర ప్రాంతంలో రూ.36 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రహదారి పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైతే ఇలాంటి అభివృద్ధి పనులను కంటోన్మెంట్ ప్రాంతమంతటా చేపట్టవచ్చని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం తాను ఇటీవల నిరాహార దీక్ష చేపట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దీపిక, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ధాకు నాయక్, డిప్యూటీ ఇంజినీర్ దీపిక, అసిస్టెంట్ ఇంజినీర్ వరుణ్ దేవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, వైష్ణవి యాదవ్, టెంపుల్ కమిటీ చైర్మన్లు ప్రభాకర్ యాదవ్, గౌరీ శంకర్, వెంకట్రాజు, ధనలక్ష్మి, శేఖర్ ముదిరాజ్, నందికంటి రవి, నాగేందర్ యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, అజయ్ కుమార్, సంతోష్ (విక్కీ), సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయినపల్లి, ఫిబ్రవరి 05.(ప్రజా జ్యోతి) :** మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబాలు, సమాజం ముందుకు సాగుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా మైనారిటీ కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గంలోని మహిళా సోదరీమణులకు మంజూరైన 200 కుట్టు మిషన్లను గురువారం లీ ప్యాలెస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం చేయూతనిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మహిళల అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఇలియాజ్ అహ్మద్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని దండమూడి ఎంక్లేవ్ లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఆ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కళ్యాణం సందర్భంగా స్వామివారి పట్టు వస్త్రాలతో భక్తులతో కలిసి ఊరేగింపును పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు, అదేవిధంగా ఆ స్వామివారు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ కమిటీ వారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాలనీ వాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలవేళ బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు బూర్గుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్, హరీష్ శంకర్ నాయక్, పాండు నాయక్, సునీల్ నాయక్, అర్జున్ నాయక్, రవినాయక్, శంకరయ్య గౌడ్ తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో వారు బీఆర్ఎస్‌లో చేరగా, డాక్టర్ మెతుకు ఆనంద్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులకు ఆన్‌లైన్ ఓరియంటేషన్



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి):** మునిసిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ పోలీసు అధికారులకు ఆన్‌లైన్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద డూస్ అండ్ డోంట్స్ పాటించాలని సూచించారు. 100, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని అడ్డుకోవాలని తెలిపారు. అక్రమ నగదు, మద్యం తరలింపును అరికట్టేందుకు వాహన తనిఖీలు, క్యాష్ సీజ్ చర్యలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. అలాగే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ముఖ్యమైన చట్ట విభాగాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణతో పోలీసు సిబ్బందిలోని సందేహాలు నివృత్తి అయ్యాయని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, డి సి ఆర్ బి డి.ఎస్.పి జానయ్య, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, తాండూర్ డిఎస్పి యాదయ్యలతోపాటు సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రచారం జోరు

- అభివృద్ధికి కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపు
- కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి) :** మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ధరవాత్తి రమేష్ నాయక్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది.ఈ ప్రచార కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో వేగవంతమైన అభివృద్ధి జరగాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎనిమిదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగనుందని, అందువల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి పనులు త్వరత్వరగా జరుగుతాయని తెలిపారు. అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.100 కోట్ల నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని చెప్పారు. ఆ నిధులతో డ్రైనేజీ వ్యవస్థ, రహదారి అభివృద్ధి వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. అలాగే ఆసరా పెన్షన్లు 4000 రూపాయలు పెంచుతామణి, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో అలియాబాద్ మున్సిపాలిటీ సర్వాంగీణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం

ప్రచారంలో దూసుకుపోతున్న సిహెచ్ అనురాధ



**తాండూరు ఫిబ్రవరి 5 ప్రజాజ్యోతి :** 28వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి సిహెచ్ అనురాధ రవీందర్ గెలుపు ఖాయంగా కనిపిస్తుంది. గురువారం రోజు వార్డులోని ఇంటింటి ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలతో మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని కోరారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. వార్డు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం కోసం తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తాండూరు మున్సిపల్ పీఠం కూడా బిఆర్ఎస్ కే దక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధి కోసం రావాల్సిన నిధులతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ గౌడ్, రవీందర్, రామలింగారెడ్డి, మహిళలు కార్యకర్తలు ఉన్నారు.

# కోరుట్ల రాజకీయాల్లో కీలక మలుపు

## బీఆర్ఎస్ బీజేపీలకు పెరుగుతున్న ఆదరణ...

కోరుట్ల,ఫిబ్రవరి 05 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణ రాజకీయ వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒకవైపు భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్, మరోవైపు భారతీయ జనతా




పార్టీ బీజేపీ లకు ప్రజాదరణ పెరుగుతుండగా, కాంగ్రెస్ పార్టీలో మాత్రం అంతర్గత అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది.కాంగ్రెస్ పార్టీలో ఎన్నేళ్లుగా పని చేసిన పలువురు కార్యకర్తలకు టికెట్లు దక్కకపోవడంతో తీవ్ర నిరాశ నెలకొంది. ఈ పరిస్థితిలో కొందరు నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, మరికొందరు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగారు. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బగా మారుతోంది.టికెట్ల పంపిణీలో అన్యాయం జరిగిందన్న భావనతో కార్యకర్తలు, నాయకులు పార్టీపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పని చేసిన వారికి గుర్తింపు లేకపోవడం వల్లే పార్టీ వీడాల్సి వస్తోంది అన్న మాటలు కార్యకర్తల నోట వినిపిస్తున్నాయి. ఫలితంగా కాంగ్రెస్ శిబిరంలో చీలికలు స్పష్టమవుతుండగా, ఓటు బ్యాంక్ చెల్లాచెదురయ్యే పరిస్థితి ఏర్పడింది.ఇదే సమయంలో బీఆర్ఎస్, బీజేపీలు తమ బలాన్ని పెంచుకునే దిశగా ముందడుగు వేస్తున్నాయి. స్థానిక సమస్యలపై దృష్టి పెట్టడం, అభివృద్ధి హామీలతో ప్రజలను ఆకట్టుకోవడం ద్వారా ఈ రెండు పార్టీలకు మద్దతు పెరుగుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, కోరుట్ల పట్టణ రాజకీయాల్లో ఈ మార్పులు రానున్న ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొంటుందో, అంతర్గత అసంతృప్తిని ఎలా చల్లారుస్తుందో అనేదే ఇప్పుడు ప్రధాన చర్చాంశంగా మారింది.

– కాంగ్రెస్‌కు గట్టి దెబ్బ బీఆర్ఎస్ లోకి వసి ఉర్ రెహమాన్

కోరుట్ల పట్టణ రాజకీయాల్లో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత అసంతృప్తి నేపథ్యంలో, ఆ పార్టీకి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, 32వ



వార్డు ఇన్‌చార్జిగా కొనసాగిన వసి ఉర్ రెహమాన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారత రాష్ట్ర సమితిలో చేరారు.ఎన్నేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డప్పటికీ తగిన గుర్తింపు, అవకాశాలు దక్కలేదన్న ఆవేదనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. టికెట్ల పంపిణీలో అన్యాయం జరిగిందన్న భావన కాంగ్రెస్ శిబిరంలో తీవ్రంగా ఉందని, అదే తన రాజీనామాకు కారణమని వసి ఉర్ రెహమాన్ స్పష్టం చేసారు.బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం ఆయన 32వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా బరిలో ఉన్నారు. స్థానిక సమస్యలపై స్పష్టమైన అవగాహన, ప్రజల్లో ఉన్న మంచి పేరు తనకు బలంగా మారుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ చేరికతో కోరుట్లలో బీఆర్ఎస్ శక్తి మరింత పెరిగిందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఇదిలా ఉండగా, ఒకవైపు భారతీయ జనతా పార్టీ, మరోవైపు బీఆర్ఎస్ ప్రజల్లో పట్టు పెంచుకుంటుండగా, కాంగ్రెస్ మాత్రం వరుస రాజీనామాలతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. సీనియర్ నేతలే పార్టీని వీడుతుండటంతో కాంగ్రెస్ ఓటు బ్యాంక్ చీలిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.మొత్తంగా చూస్తే, వసి ఉర్ రెహమాన్ బీఆర్ఎస్‌లో చేరడం కోరుట్ల రాజకీయాల్లో కీలక మలుపుగా మారిందని, ఇది రానున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పెళ్లిరోజును పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టి షర్ట్ లు పంపిణీ,

### శేరె జ్యోతి,మహేష్ దంపతులకు వెల్లువెత్తుతున్న అభినందనలు,

ఎండపల్లి,ఫిబ్రవరి 5,( ప్రజా జ్యోతి)
ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన సామాజిక సేవకులు శేరె మహేష్,జ్యోతి దంపతులు వారి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చర్లపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ సుమారుగా 7000



విలువ గల 30 మంది విద్యార్థులకు ఏకరూప (టీ షర్ట్) దుస్తులను అందజేసి వారి వివాహ వేడుకలను విద్యార్థులతో జరుపుకున్నారు అనంతరం విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి,స్వీట్స్ పంపిణి చేశారు,కాగా ప్రస్తుత సమాజంలో కొంత మంది ఎన్నో ఆడంబరాలతో జీవితం గడుపుతున్న ఈ తరుణంలో వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని,విద్యార్థులకు ఏకరూప (టీ షర్ట్ )దుస్తులను అందించిన శేరె జ్యోతి మహేష్ దంపతులను పలువురు అభినందిస్తున్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సత్యం ఉపాధ్యాయులు,కర్ణాకర్ గ్రామ సర్పంచ్,పడిదం లావణ్య మొగిలి ,ఉపసర్పంచ్ అలుగం తిరుపతి,వార్డు సభ్యులు జెల్ల శ్రీనివాస్ అదే రామన్న,అలుగం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు,

## 23 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చిత్తారి ఆనంద్ గెలుపు కోసం కల్వకుంట్ల విద్యాసాగర్ రావు..

ప్రజా జ్యోతి కోరుట్ల ఫిబ్రవరి 5:
మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 23 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చిత్తారి ఆనంద్ మద్దతుగా బిఆర్ఎస్ జిల్లా



అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఇంతింట ప్రచారం నిరవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందన్నారు. తమ అభ్యర్థిని గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తారి ఆనంద్, గుడ్ల మనోహర్, 23 వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

### జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్

కొడిమ్యాల,ఫిబ్రవరి 05,(ప్రజాజ్యోతి):
రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సూచించారు.కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ పథకంపై రైతులకు అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా గోగూరి గోపాల్ రెడ్డి ఫారాన్ని సందర్శించారు.ఆయన మాట్లాడుతూ మండలానికి ఒక



క్లస్టర్‌ను ఎంపిక చేసి రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.సేంద్రీయ కూరగాయల సాగు, డ్రాగన్ ఫ్రూట్, ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల భూసారం కాపాడుతూ, తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధ్యమవుతాయని చెప్పారు. రైతులు ఈ విధానాన్ని స్వీకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఏడీఏ రాజుల నాయుడు, టెక్నికల్ ఏవో శ్రీనివాస్, ఏఈఓ రాజేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేంద్ర రెడ్డి, మాజీ ఇంచార్జి సర్పంచ్ చల్ల శ్రీనివాస్, కృషి సఖులు రమాదేవి, లతతో పాటు రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అంటేనే బీజేపీ

మెట్‌పల్లి, ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి:
బీజేపీ అంటేనే అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీక అని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం మెట్‌పల్లి పట్టణంలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 15వ వార్డులో అరిగెల అనూష – రాకేష్, 18వ వార్డులో చెట్లపల్లి మీనా – సుఖేందర్ గౌడ్, 26వ వార్డులో బొడ్ల రమేష్‌లకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో ఆప్యాయంగా మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం మరియు రాష్ట్రంలో బీజేపీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పట్టణ అభివృద్ధికి బీజేపీ అభ్యర్థులే సరైన ఎంపిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధికి అభయ"హస్తం"

- హుజురాబాద్ అభివృద్ధి ప్రదాత "వడ్లూరి"
- జోరుగా వడ్లూరి శ్రీలేఖ ప్రచారం

హుజురాబాద్, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి :
22వ వార్డు అభివృద్ధికి ఇదే మా అభయ"హస్తం" అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్లూరి శ్రీలేఖ ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి అంటేనే తెలిసింది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అత్యంత సుందరంగా హిందూ స్మశాన వాటిక నిర్మించారు. అంతేకాకుండా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ పార్కు ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపులా చిన్నచిన్న డబ్బాలలో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారుల ఇబ్బందులను గుర్తించి షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేశారు. అంబేద్కర్ వద్ద ఫౌంటెన్ నిర్మాణం తో పాటు సూపర్ బజార్ రోడ్డు మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ కుమార్తె వడ్లూరి శ్రీలేఖ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శ్రీలేఖకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నృత్యాలు చేస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు. గడపగడపకు తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. తన తండ్రి తరహాలోనే వార్డు అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. ముంపు ప్రాంతాల డ్రైనేజీ వ్యవస్థ అతలాకుతలంగా ఉందని తనని గెలిపిస్తే





వడ్లూరి అనేంతగా హుజురాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ ది. అదే తరహాలో 22 వ వార్డు అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇస్తూ ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. రోడ్ల వెడల్పు నుండి పట్టణ సుందరీ కరణ పనులను ఆయన చేసిన విషయం హుజురాబాద్ ప్రజలకు ఇరుకుగా ఉండి వ్యాపారులకు, ప్రజలకు ఇబ్బందికరంగా ఉండేది. రోడ్డు వెడల్పు పనులను చేపట్టి ఆ సమస్యను పరిష్కరించిన వ్యక్తి వడ్లూరి విజయ్ కుమార్. పట్టణంలోని సిసి రోడ్లు, డ్రైనేజీ చేసి హుజురాబాద్ అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు.
– జోరుగా వడ్లూరి శ్రీలేఖ ప్రచారం
మొదలు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా సిసి రోడ్ల నిర్మాణం తోపాటు అన్ని అభివృద్ధి పనులను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సహకారంతో అభివృద్ధి చేసి తీరుతానని హామీ ఇచ్చారు.

## 6, 7వ తేదీ ల లో సీఎం కప్ నియోజకవర్గస్థాయి క్రీడలు

చొప్పదండి, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో ఈనెల 6వ,7వ తేదీలలో చొప్పదండి నియోజకవర్గ క్రీడలు ఉదయం 10 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని క్రీడల నిర్వహణ కమిటీ కన్వీనర్, మండల విద్యాధికారి పి.మోహన్ తెలిపారు. నియోజకవర్గం లోని మల్యాల,కోడిమ్యాల, బోయిన్ పల్లీ, గంగాధర, రామడుగు,చొప్పదండి మండలాలలో ఎంపికైన మండల జట్లు మాత్రమే ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈనెల 6వ తేదీన బాలురకు,7 వ తేదీన బాలికలకు కబడ్డీ, కోకో,వాలీబాల్, అథ్లెటిక్స్,యోగా క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

## కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి మేకల రాణి రాజయ్య

సుల్తానాబాద్, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి మేకల రాణి రాజయ్య గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి కమలం




పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.
తనకు అవకాశం కల్పిస్తే 14వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ ఆరో వార్డు అభ్యర్థి బాకం సాయికిరణ్

సుల్తానాబాద్, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని సుభాష్‌నగర్ 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బాకం సాయికిరణ్ ఇంటింటా ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలను కలుసుకుని తమ సమస్యలను తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను ఎన్నికై విజయం సాధిస్తే



వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని సాయికిరణ్ హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

సుల్తానాబాద్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి )
చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యురాలు యువ మహిళా న్యాయవాది స్వప్న ను దుండగులు అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ దారుణ హత్యకు నిరసనగా గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు



హేయమైన చర్య అని, వారి రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొయిని భూమయ్య , న్యాయవాదులు భూసారపు బాల కిషన్ ప్రసాద్, మాడూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి, జోగుల రమేష్, చిలుక ఆనంద్, వంగళ యుగేందర్ రెడ్డి, వేముల స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ 26వ వార్డ్ బీజేపీ అభ్యర్థి ముమ్మర ప్రచారం.

వేములవాడ, ఫిబ్రవరి, 5: ప్రజా జ్యోతి.
వేములవాడపట్టణంలోని26వార్డ్ బీజేపీ అభ్యర్థి, మామిండ్ల.అమర్ష లక్ష్మిరాజం, గురువారం రోజున,బీజేపీ అభిమానులు, కార్యకర్తలు, వార్డ్ ప్రజలు తో కలిసి, ఇంటి ఇంటికి ప్రచారం నిర్వాయించారు, 26వార్డ్ ప్రజలు, తప్పకుండా గెలిపిస్తాం అనిఆశీస్సులుఅందిస్తున్నారు.ఈ సందర్భముగా,అమర్ష,మాట్లాడుచు,కేంద్రమంత్రి, బండి. సంజయ్ అన్న ఆశీస్సులు తో వార్డ్ ప్రజల అభిమానంతో,ముందుకుసాగుతున్నని,మీఅశీర్వదబలం,నాపైన ఉండాలి కోరారు.గతం లోబీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు, ప్రతాప. రామక్రిష్ణ,వేములవాడ గ్రామ పంచాయతీ గా ఉన్నా రోజుల్లో దారుణంగా, కరువు పరిస్థితి లో వేములవాడ, ప్రజల దహార్తి తీర్చుటకు ఆకాశ గంగ పైపులు వేసి,మంచి నీరు అందించిన, ఘనత బీజేపీ పార్టీ దేనని, రామకృష్ణ, బలపర్చిన, అభ్యర్థి గా మీముందుకు వస్తున్నాను. 26వ వార్ ను కేంద్రమంత్రి, అండదండలతో, అభివృద్ధి పరస్తాను. వార్డ్ ప్రజలు బీజేపీ పార్టీ, అత్యధిక ఓట్లు వేచి, భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు పాలుగోన్నారు.



## ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ప్రచారం షురూ

### 13వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో అంబటి జోజిరెడ్డి

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 5( ప్రజాజ్యోతి)




మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తన ఎన్నికల ప్రచారాన్ని కరీంనగర్ నగరంలో జోరుగా ప్రారంభించింది. ఈ ప్రచార కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర నేత అంబటి జోజిరెడ్డి హాజరై, 13వ డివిజన్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పెంట స్వరూప సత్యం వెంట ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జోజిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల ఆశించిన ఫలితాలను ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. పేదలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలకు మేలు చేయాల్సిన పథకాలు కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. అలాగే గత బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్ స్మార్ట్ సిటీ పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు కూడా ప్రజావ్యతిరేకంగా ఉన్నాయని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ రెండు ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలు విసిగిపోయారని, ప్రజల సమస్యలపై నిజంగా పోరాడే పార్టీ ఫార్వర్డ్ బ్లాక్ మాత్రమేనని జోజిరెడ్డి స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థి పెంట స్వరూప సత్యాన్ని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. 13వ డివిజన్ అభివృద్ధికి ఫార్వర్డ్ బ్లాక్ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తుందని తెలిపారు.కరీంనగర్ నగరంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి రోజురోజుకీ ప్రజల మద్దతు పెరుగుతోందని, ఈ ఎన్నికల్లో అధిక స్థానాలను కైవసం చేసుకునే దిశగా పార్టీ బలంగా అడుగులు వేస్తోందని జోజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న 24 వ వార్డు బీజేపీ అభ్యర్థి రాపల్లి శ్రీధర్

వేములవాడ, ఫిబ్రవరి, 5:ప్రజా జ్యోతి.
వేములవాడ మున్సిపల్ ఎన్నికల వేళ 24వ వార్డులో ప్రచారం హోరెత్తుతోంది. బీజేపీ అభ్యర్థి రాపల్లి శ్రీధర్ తన ప్రచారంలో దూసుకెళ్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. గురువారం వార్డులోని పలు వీధుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. వార్డులో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, గెలిచిన వెంటనే ఆధునిక రహదారులు నిర్మిస్తానని, అలాగే ప్రతి ఇంటికి సురక్షితమైన మినరల్ వాటర్ అందిస్తానని హామీ ఇచ్చారు. గతంలో లయన్స్ క్లబ్



వంటి సంస్థ ద్వారా చేసిన సేవలను ప్రజలు గుర్తిస్తున్నారని, వారి ఇంటి కొడుకులా, అన్నలా నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. కమలం గుర్తుపై ఓటు వేసి వార్డు అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

# అభివృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మాయమాటలు చెప్పే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- 17వ వార్డులో భారీగా కాంగ్రెస్‌లోకి చేరికలు






**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్నదకాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పెండేల రాజు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాయమాటలతో ఓట్ల కోసం ఇండ్ల వద్దకు వచ్చే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతుల ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ మాదిరిగా అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం జరిగిందని విమర్శించారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత తనదేనని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నేడు ఇల్లందులో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. 17వ వార్డు ఇంత పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరగడంతో కౌన్సిలర్ అభ్యర్థి పెండేల రాజు విజయం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సీనియర్ నాయకులు కోరం సురేందర్, ఎస్ కె జానీ, నందు, మాజీ కౌన్సిలర్ తులసీరామ్ గౌడ్, నాయకులు బండి ఆనంద్, కాకటి భార్గవ్, మారగాని శ్రీనివాస్, పెండేల హరికృష్ణ, ఎస్డి బాబా, మాడిశెట్టి రాజు, జార్జ్ గోపి, చావలి పృధ్వి, రంజిత్, గంట అశోక్, పవన్, విన్ను, ఉప్పునూతల రాము, కూనగండ్ల రాజు, అమిత్, అను ఖాన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 13వ వార్డులో ఇంటింటి ప్రచారం




**ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని డాక్టర్ మడుగు సాయి సుధారాణిని గెలిపించాలని కోరుతూ గురువారం కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల మల్లెల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ విద్యావంతురాలైన 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని డాక్టర్ మడుగు సాయి సుధారాణిని ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారని తెలిపారు. ఈనెల 11న జరుగునున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు చేదు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోటకూరి శివయ్య, ఫతే మహమ్మద్, గుజ్జర్లపూడి రాంబాబు, మడుగు వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లి రాజు, సురేష్ శంక్వార్, మాలోత్ రాజేష్, శ్రీరాముల రాంబాబు, శంక్వార్ మోహన్ లాల్, ఈశ్వర్ లాల్, బక్కతట్ల వెంకన్న, మద్ది జంపయ్య, నన్నెబోయిన రవి, ఈర్ల యాదగిరి యాదవ్, రాజబోయిన వెంకన్న, రాజు శంక్వార్, రాము కోరి, రాపర్తి రాజు, మడుగు భాస్కర్, మడుగు సరళ, ఆశా బాయ్, సీత పాసి, దేవరకొండ లావణ్య, ధనలక్ష్మి పాసి తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో ముమ్మర ప్రచారం





**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని పత్తి స్వప్న రంజిత్ ను గెలిపించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ శ్రేణులు ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి వార్డును ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని, ఈ దఫా అధికార కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానం నుంచి పోటీ చేస్తున్న పత్తి స్వప్న రంజిత్ ను వార్డు ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు ఏ టు జెడ్ శ్రీను, ఎస్ కె మక్బూల్, ప్రేమ్ కుమార్, సాపాటి రాజు, మధుబాబు, అజ్జు, బంగారు శ్రీనివాస్, సత్యం, స్వామి నాయక్, పాషా, పవన్ చింటూ, శివాజీ, అతహార్, సింధు, శోభ, అలివేలు, పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వంశీ గెలుపుకై ప్రచారం

**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అజ్మీర వంశీ గెలుపుకై గురువారం కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీని ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ప్రజలు ఇతర పార్టీల వారు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే మరింత అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని ఓటర్లకు వివరించారు. వార్డు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజ్మీర వంశీకి ఓట్లు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు, నాయకులు వత్స వెంకన్న, గుండంపల్లి సతీష్, నయీమ్, రాజేందర్, లక్ష్మణ్, నల్ల శ్రీను, శ్వేత, విజయ, కవిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




# 16వ వార్డులో ఎమ్మెల్యే ప్రచారం







**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని ఉల్లింగ విజయలక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉల్లింగ విజయలక్ష్మిని వార్డు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వార్డు అభివృద్ధి బాధ్యత తనదేనని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించే బాధ్యత వార్డు ప్రజలదేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి అధిక నిధులు తెచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మాయమాటలతో ఓట్ల కోసం వచ్చే వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజల ఆదరాభిమానాలు చూస్తుంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలుపు ఖాయమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఇంచార్జ్ కాకటి భార్గవ్, సర్పంచ్ పాయం లలిత, ఎస్సి సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడివాడ వీరభద్రం, నాయకులు దండుగుల శివ, ఖాదర్, వూట్ల రాందాస్, వూట్ల రాజేష్, చెరుకూరి వీరేందర్, సంతోష్, విశ్వనాధం, వెంకట్, ఖాజా, కమల్, లక్ష్మణ్, చంద్రకళ, రాధమ్మ, ఏర్పుల గాయత్రీ, వూట్ల స్వరూప, తార, కాలమ్మ, లత, లక్ష్మి పట్టణ యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థిని గెలుపు కోసం ప్రచారం




**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిని పింగళి అనూహ్య గెలుపు కోసం గురువారం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, ఎన్నికల కోఆర్డినేటర్ ఆర్జెసి కృష్ణ లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా వార్డు ప్రజలు మాజీ ఎమ్మెల్యే, ఎన్నికల కోఆర్డినేటర్ ఆర్జెసి కృష్ణ లకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకవర్గం మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. ఐక్య కూటమి బల్లపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిని పింగళి అనూహ్య కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన ఐక్య కూటమి అభ్యర్థులదే గెలుపని, మున్సిపాలిటీని ఐక్య కూటమి కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, బిఆర్ఎస్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, పింగళి నరేష్, బర్మావత్ లాల్ సింగ్, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, తాండ్ర నాగరాజు, అనిల్, అవుల రాజమణి, సిరిమల్ల రాజు, సిపిఎం నాయకుడు ఆలేటి కిరణ్, ఐక్య కూటమి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 7వ వార్డులో ముద్రగడ వంశీ ఇంటింటి ప్రచారం




**ఇల్లందు, ఫిబ్రవరి 5, ప్రజాజ్యోతి:** మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో టిడిపి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి ముద్రగడ వంశీ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏడవ వార్డు ప్రజలు తలను ఆదరించి కత్తెర గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత కొన్ని ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటున్నానని, స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలను వాడుకోలేదని స్పష్టం చేశారు. మీ వార్డు సభ్యుడిగా, మీ ఇంటివాడిగా, మీకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని ఏడవ వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నగర్ పంచాయతి సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు శ్యామ్ తివారి, కారు నరసన్న, గొగ్గెల రాజేష్, ముక్కు శ్రీ వేద్, బాసాని నవీన్, కుక్కల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహాలు

- స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ

**కల్లూరు, ఫిబ్రవరి 05: ప్రజా జ్యోతి** కల్లూరు పురపాలక సంఘంలో నిర్వహిస్తున్న ఎన్నికల సన్నాహాలను బుధవారం ఖమ్మం జిల్లా మదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సమీక్షించి, మౌలిక సదుపాయాలు మరియు సిబ్బంది ఏర్పాట్లపై సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మెరుగుపడటానికి అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో బ్యాలెట్ బాక్సుల భద్రత, కౌంటింగ్ హాల్‌లో అవసరమైన సదుపాయాలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ స్టేషన్లకు సామగ్రి విభజన వంటి అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం. రామ దుర్గారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ బి. చలపతి, ఎమ్మార్వో పులి సాంబశివుడు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి
- ఫిబ్రవరి నెలాఖరుకు సీవరేజ్, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ఔట్ పేషెంట్ సేవలు మెరుగ్గా అందించేందుకు ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం
- 7 రోజుల వ్యవధిలో లిఫ్ట్ మరమ్మత్తు పూర్తి చేయాలి
- మార్చి 15 నాటికి ఎస్‌టిపి నిర్మాణం పూర్తి
- ఎఫ్ఆర్ఎస్ విధానంలో ఆసుపత్రి సిబ్బంది హాజరు
- ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, పెండింగ్ పనులపై వివిధ విభాగాల వైద్యులు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జనరల్ ఆసుపత్రి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్ లో గురువారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, ఆసుపత్రిలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఆసుపత్రి వైద్య అధికారులు, మున్సిపల్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం ఆసుపత్రిలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ పద్ధతిలో వెంటనే మార్పు రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెండు వారాలకు ఒకసారి ఆసుపత్రి పని తీరుపై ఖమ్మం మున్సిపల్ కమీషనర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రిలోని 10 స్పెషల్ రూమ్ మరమ్మత్తు పనులు మునిసిపల్ కార్పోరేషన్ ద్వారా చేపట్టి 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో వినియోగించేందుకు జిజిహెచ్ వద్ద 5 లక్షల రూపాయలు నిరంతరం అందుబాటులో పెడతామని, ఏ విభాగంలోనైనా వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం ఉంటే, వెంటనే కొనుగోలు చేయాలని, ఆసుపత్రిలో కోటి 65 లక్షలతో చేపట్టిన టాయిలెట్స్ లను రాబోయే నెల రోజుల వ్యవధిలో 100 శాతం పూర్తి చేసి, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వాటి నిర్వహణకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ. లను నియమించి పాలన వ్యవహారాలు వారికి అప్పగించాలని కలెక్టర్ సూచించారు. ఎం.సి.హెచ్. లోని సీవర్ లైన్స్, టాయిలెట్స్ పనులు ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి ముందు ఉన్న ఖాళీ స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓపి రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక బ్లాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఓపి కోసం 3 డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి, 7 రోజుల్లో లిఫ్ట్ పని చేయాలన్నారు. ఆసుపత్రి అవసరాల కోసం ప్రస్తుత వాటర్ సంప్ సరిపోవడం లేదని, మరో 200 కేఎల్ సామర్థ్యంతో కూడిన సంప్ నిర్మించాలని అన్నారు. వర్షా కాలం ముందే ఆసుపత్రి భవనం నుండి ఎక్కడా వాటర్ లీకేజి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎస్.టీ.పి. పెండింగ్ నిర్మాణ పనులను మరొక కాంట్రాక్టర్ తో చేపట్టి మార్చి 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన ఫైర్ సేఫ్టీ పనులు, సిసి కెమెరాల ఏర్పాటు మార్చి 15 నాటికి ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. ఆసుపత్రి వద్ద రోడ్డు పై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన భద్రత ఏర్పాట్లు ఉండాలన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అంతర్గత రోడ్లు, ఫుట్ పాత్ తో సహా నిర్మాణ పనులు చేపట్టి నెలాఖరు వరకు పూర్తి చేయాలని అన్నారు. నెలకు 55 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో పారిశుద్ధ్యం ఉండటం లేదని కలెక్టర్ అన్నారు. పారిశుద్ధ్య పని తీరు సరిగ్గా లేదంటూ సంబంధిత ఏజెన్సీలకు నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యం పని తీరు ఇంప్రూవ్ కాని పక్షంలో సదరు ఏజెన్సీ రద్దు చేయాలని డీఎంఈకు లేఖ రాయాలని అన్నారు. ఆసుపత్రిలో ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో పారిశుద్ధ్య సిబ్బంది హాజరు నమోదయ్యేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎఫ్.ఆర్.ఎస్. హాజరు రిపోర్ట్ ఆధారంగా పారిశుద్ధ్య సిబ్బందికి సంబంధించి జీతాలు చెల్లింపు చేయాలని అన్నారు. బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 11 నాటికి బయో మెడికల్ ఇంజనీర్ తాత్కాలికంగా నియామకం చేపట్టాలని, ఆసుపత్రి కోసం అవసరమైన సామాగ్రి కొనుగోలుకు అందించిన ప్రతిపాదనలు ఫాలో అప్ చేస్తూ త్వరగా ఆసుపత్రికి చేరేలా చూడాలని, టిఫ్ఫా స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత 3 నెలలుగా జనరల్ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గుతుందని అన్నారు. అత్యంత క్లిష్టమైన హై రిస్క్ కేసులను గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేసిన తర్వాత ఆ కేసులను ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, మునిసిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, వివిధ విభాగాల వైద్య అధికారులు, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లలో ప్రజల కోసం అనేక అభివృద్ధి పనులు

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన



రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్ధాలు చెబతోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మరోసారి మోసపోయినట్లు అవుతుందని చెప్పారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మున్సిపల్ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ ఎన్ని పంట కాలాలు గడిచాయి..? ఎన్నిసార్లు రైతుబంధు వేసిండో చెప్పాలి. రైతుబంధు రైతన్నల ఖాతాలో వేయడానికి ముఖ్యమంత్రికి మున్సిపల్ ఎన్నికలు ఏ విధంగా అడ్డు వస్తున్నాయి? కేవలం ఎన్నికలు అయిపోయేంత వరకు ఆశ చూపించి, మరొకసారి మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ఈ మాట చెబుతున్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను కూడా పక్కన పెట్టారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు.

# ఊపందుకున్న బల్దియా పోరు..

### టికెట్లు దక్కని ఆశావాహులు రెబల్స్ గా బరిలో

### అన్ని పార్టీలకు రెబల్స్ బెడద

### మున్సిపల్ కార్యాలయాల పై జెండా ఎగుర వేయదడానికి నేతల తపన

### తెల్లవారుజాము నుంచే వీధుల్లోకి

### కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పా ర్టీల పోటా పోటీ

### మంచిర్యాల కార్పొరేషన్ పై బిజెపి కన్ను

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి): బల్దియా పోరు రసవత్తరంగా జరుగుతోంది. నేతలు పోటా పోటీగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. టికెట్లు లభించని నేత లు రెబల్స్ గా రంగంలోకి దిగి పార్టీలకు చుక్కలు చూపిస్తు న్నారు. ఈసారి బల్దియాలో స్వతంత్ర అభ్యర్థులు కూడా పె ద్ద ఎత్తున రంగంలోకి దిగారు. ఎన్నిక తేదీ దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థుల్లో టెన్షన్ మొద లైంది. గడపగడపకు,ఇంటింటి కి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నా రు. ఈ సారి అన్ని పార్టీలు కూ డా మహిళలకు అధిక ప్రాధా న్యతను ఇవ్వడంతో పెద్ద ఎ త్తున మహిళ లు కూడా రంగం లోకి దిగి తమ సత్తాచాటేందు కు పోటీ పడుతున్నారు. స్వ తంత్ర అభ్యర్థులు, పార్టీల రెబ ల్స్ అభ్యర్థులు తమ తమ స త్తా చాటు కునేందుకు పెద్ద ఎ త్తున ప్రచారాన్ని నిర్వహిస్తు న్నారు. టికెట్లు ఇవ్వని పార్టీ లకు తగిన బుద్ధి చెబుతామం టూ సవాల్ విసిరి గెలిచి చూ పిస్తామని ప్రతిన బూని ప్రచా రాన్ని తమదైన రీతి లో నిర్వ హిస్తున్నారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో ఒక్క సారిగా ప్ర చారం ఊపందుకుంది. ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో 10 మున్సిపాలిటీలకు ఒక కార్పొరే షన్ కు ఈ ఎన్నికలు జరుగు తున్నాయి. మొదట పోటా పో టీగా తమ నామినేషన్లు దాఖ లు చేసిన నేతలు ఆ తర్వాత మెల్లిమెల్లిగా టికెట్లు దక్కక పో వడంతో పోటీ నుంచి అనేక మంది తప్పుకున్నారు. ఎన్నిక ల్లో పోటీ చేయడం ఖర్చుతో కూడుకు న్నదని భావించి కొంద రు, పార్టీ పెద్దల బుజ్జగింపు లో తో మరికొందరు, అనేక మంది పోటీలో నుంచి తప్పుకున్నా రు. అయినప్పటికీ



కొందరు మొండిగా రెబల్స్ గా ఎదురో డ్డుతున్నా రు. అదిలాబాద్ బల్దియాలో దాదాపు 49 వార్డు ల స్థానాలకు గాను 314 మం ది అభ్యర్థులు రంగంలో ఉన్నా రు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు 49 వార్డులకు గాను49 మంది చొప్పున అభ్యర్థులను రంగంలోకి దింపగా ఇతర పా ర్టీలకు చెందిన 65 మంది అ భ్యర్థులు కూడా రంగంలో ఉ న్నారు. ఇదిలా ఉండగా అది లాబాద్ బల్దియాలో స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద ఎత్తున రంగంలో ఉన్నారు. దాదాపు 93 మంది స్వతంత్ర అభ్యర్థు లు 49 స్థానాల్లో పోటీ పడుతు న్నారు. ఇదిలా ఉండగా నిర్మల్ జిల్లాలో ఉన్న మూడు మున్సి పాలిటీలలో కూడా పోటా పో టీగా అభ్యర్థులు రంగంలోకి ది గారు. నిర్మల్ మున్సిపాలిటీకి నిర్మల్ లో 42 వార్డుల స్థానాల కు గాను బిఆర్ఎస్ పార్టీ 36 స్థానాల్లో, బిజెపి 42, కాంగ్రెస్ పార్టీ 42 మంది చొప్పున అభ్య ర్థులను రంగంలోకి దింపగా, ఇ తరులు 35 మంది, స్వతంత్ర అభ్యర్థులు 27 మంది అభ్య ర్థులు పోటీపడుతున్నారు. ఇ దే జిల్లాలో బైంసా మున్సిపాలి టీలో మొత్తం 26 వార్డు స్థానా లకు గాను కాంగ్రెస్ పార్టీ 24, బి ఆర్ఎస్15 స్థానాల్లో పోటీలో ఉండగా, బిజెపి అభ్యర్థులు కే వలం 12 స్థానాల్లో మాత్రమే పోటీ పడుతున్నారు.బైంసాలో బిజెపి కేవలం 12 స్థానాల్లో పో టీ పడడం పలువురిని ఆశ్చర్య పరుస్తోంది. ఇక్కడ సిట్టింగ్ ఎ మ్మెల్యే కూడా ఉన్నారు. అయి తే ఈ బల్దియాని కూడా ఈ సా రి కైవసం చేసుకుంటా మని ఆ పార్టీ నేతలు గంట పతంగా చె బుతున్నప్పటికీ అభ్యర్థులను తక్కువ స్థానాల్లో రంగంలోకి దింపడం పట్ల పలు అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇక్కడ స్వతంత్ర అ భ్యర్థులు దాదాపు 46 మంది రంగంలో ఉన్నారు. ఇతరులు 18 మంది ఉన్నారు. అయితే బిజెపి స్వతంత్ర అభ్యర్థుల పై నమ్మకం పెట్టుకొని తక్కువ మంది పార్టీ అభ్యర్థులను రం గంలోకి దింపినట్లు తెలుస్తోం ది. ఈ బల్దియాను కైవసం చే సుకోవడానికి బిజెపి ఆచితూ చి అడుగు వేస్తున్నట్లు తెలు స్తోంది. ఇక ఇదే జిల్లాలో మరో మునిసిపాలిటీ అయిన ఖానా పూర్ ఇది కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ, అతి చిన్న ము న్సిపాలిటీ అని కూడా చెప్పవ చ్చు. ఇక్కడ కేవలం 12 వార్డు లు మాత్రమే ఉన్నాయి. ఈ 12 వార్డులలో కూడా అభ్యర్థు లు పోటాపోటీగా ఉన్నారు. ప్ర ధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజెపి పార్టీలు 12 మంది చొప్పున తమ అభ్యర్థులను భ రీలోకి దింపగా ఇతరులు 14 మంది, స్వతంత్రులు 16 మం ది అభ్యర్థులు రంగంలో ఉన్నా రు. మొత్తం ఈ ఖానాపూర్ మున్సిపాలిటీలో 56 మంది పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా గిరిజన ప్రాంతమైన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బల్దియాలలో కూడా తమదైన రీతిలో అభ్యర్థులు పోటీపడు తున్నారు. ఈ జిల్లాలో రెండు మున్సిపాలిటీలు మాత్రమే ఉ న్నాయి. ఒకటి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కాగా మరొకటి సిర్పూర్ కాగజ్ నగర్ మున్సి పాలిటీ ఉంది. ఆసిఫాబాద్ బ ల్దియాలో అతి తక్కువ మంది అభ్యర్థులు రంగంలో ఉండగా సిర్పూర్ కాగజ్ నగర్ లో మా త్రం అధిక మంది పోటీ పడు తున్నారు. ఆసిఫాబాద్ బల్ది యాలో కేవలం 20 వార్డులకు గాను 19 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కాగా 20 మంది బిఆర్ఎస్ పార్టీ నుంచి, బిజెపి నుంచి 18 మంది అభ్యర్థులు భరిలో ఉన్నారు. ఇతరులు 15 మంది, స్వతంత్రులు 22 మం ది మొత్తం 94 మంది అభ్యర్థు లు ఆసిఫాబాద్ బల్దియా లో పోటీ పడుతున్నారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 29 మంది, బిఆర్ ఎస్ పార్టీనుంచి 30, బిజెపి నుంచి 30 మంది వార్డు స్థానా లలో పోటీ పడుతుండగా ఇత రులు 18 స్వతంత్రులు 23 మంది అభ్యర్థులు బరిలో నిలి చారు. ఇక మంచిర్యాల జిల్లా లో ఐదు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ స్థానాలు ఉండగా నాలుగు మున్సిపాలిటీలకు ఒ క కార్పొరేషన్ కు ఎన్నికలు జ







రుగుతున్నాయి. అయితే ఈ జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపా లిటీలో మొత్తం 34 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 34 మంది అభ్యర్థులు, బిఆర్ఎస్ పార్టీ నుంచి 34 మంది అభ్య ర్థులు, బిజెపి నుంచి 20 స్థానా ల్లో పోటీ పడుతున్నారు. ఇత రులు 18 మంది, స్వతంత్రులు 66 మంది ఈ మున్సిపాలిటీ లో బరిలో ఉన్నారు. ఇదిలా ఉండగా ఇదే జిల్లాలో క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 22 మంది, బిఆర్ ఎస్ పార్టీ నుంచి 22 మంది, బి జెపి పార్టీ నుంచి 15 మంది పో టీపడుతు న్నారు. అయితే ఇ క్కడ ఇతరులు 19 మంది అ భ్యర్థులు రంగంలో ఉండగా స్వతంత్రులు 35మంది పోటీ పడుతున్నారు. ఇదే జిల్లాలో చెన్నూర్ మున్సిపాలి టీలలో మొత్తం 18 వార్డులకు గాను 18 కాంగ్రెస్, 18 బి ఆర్ ఎస్, 18 బిజెపి స్థానాలలో పో టీ చేస్తుండగా ఇతరులు 15 స్థా నాల్లో, స్వతంత్రులు 38 మంది పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా ఇదే జిల్లాలో లక్షెట్టిపే ట మున్సిపాలిటీలలో ఉన్న మొత్తం 15 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 15 మం ది, బిఆర్ఎస్ పార్టీ నుంచి 14 మంది, బిజెపి నుంచి 14 మం ది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండగా ఇతరులు ఆరుగురు, స్వతంత్రులు 11 మంది ఎన్ని కల బరిలో నిలిచారు.

#### మంచిర్యాల కార్పొరేషన్ పై ప్రత్యేక ఫోకస్

ఇక పార్టీలన్నీ మంచిర్యాల కార్పొరేషన్ పై ప్రత్యేక పోకస్ పెట్టాయి. మంచిర్యాల మేయ ర్ స్థానం ను ఈసారి తప్పకుం డా కైవసం చేసుకోవాలని ప్ర ధాన పార్టీలు పోటీ పడుతు న్నాయి. ఈ కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్ లు ఉ న్నాయి. ఈ 60 డివిజన్ లో కూడా 240 మంది కా ర్పొరేట ర్ల కోసం పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 59 వార్డు లకు, బిఆర్ఎస్ పార్టీ నుండి 58 వార్డులకు, బిజెపి నుంచి 58 వార్డులకు అభ్యర్థులు రం గంలో ఉండగా ఇతరులు 46 మంది, స్వతంత్రులు 19 మం ది ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ కార్పొరేషన్ పై ప్రధాన పా ర్టీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ము ఖ్యం గా బిజెపి ఈ కార్పొరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తె లుస్తోంది. దీనిని ఈ సారి కైవ సం చేసుకోవా లనే పట్టుతో ముందుకు కదులుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతూ ర్పు లో బిజెపి అంతగా పట్టు లేకపోయినప్పటికీ ఈ మున్సి పల్ కార్పొరేషన్ తో ఈ జిల్లా లో పట్టు సాధించాలని ఆ పార్టీ పట్టుదలతో ఉంది. మంచిర్యా ల మున్సిపల్ కార్పొరేషన్ పై తప్పకుండా ఈ సారి జెండా ఎ గురవేస్తామన్న నమ్మకంతో ఆ పార్టీ నాయకులు పట్టుదలతో పోటా పోటీగా ప్రచారం నిర్వ హిస్తున్నారు.

# ప్రజాపాలనపై విషం.. చిమ్ముతున్నారు



మొదటిపేజీ తరువాయి..

పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి.పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం అని రేవంత్ అన్నారు. భాజపా, బీఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది. బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు.

రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశర చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్దిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్దాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు. 2027 లో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయి.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తాం అని సిఎం అన్నారు. ఎకో టూరిజంను అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చి దిద్దుతాం అన్నారు. మేడారం సమ్మక్క– సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రాలేదని అంటూ.. పేదోళ్ల దేవుళ్లను మొక్కేందుకు వాళ్లకు నామోషీ.. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు. కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తాం. వరంగల్, కరీంనగర్ జంట నగరాలుగా అభివృద్ధి చేసి రెండింటి మధ్యలో డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తాం అని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగులోఅడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రు. 5 కోట్లతో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన– ప్రగతి బాట' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తామని కరీంనగర్ గడ్డపై నుంచి సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సర్వం కోల్పోయినా.. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారని అన్నారు. పదేళ్లు అంది వచ్చిన అధికారాన్ని అవకాశాన్ని ఉపయోగించుకుని బీఆరెస్ నాయకులు వేల కోట్లు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేం లేదు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వాళ్లు విషం చిమ్ముతున్నారు. పదేళ్లలో కనీసం పేదలకు డబుల్ బెడ్రూంలు కూడా ఇవ్వలేదు.ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుకుంటున్నాం రైతులకు ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్.. అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. సన్నబియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచితసౌకర్యం అందించాం అన్నారు. పదేళ్లలో బీఆరెస్ ఏం చేసింది, పన్నెండేళ్లల్లోమోదీ ఏం చేశారో చర్చిద్దాం రండి? రెండేళ్లలో మేం ఏం చేశామో చెబితే మీ గుండెలు పగులుతాయ్ అని సిఎం అన్నారు. నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు. వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం.హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచాం. చొప్పదండిలో డిగ్రీ కాలేజీ నిర్మిస్తున్నాం. రైతులకు 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశాం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించాం. కేవలం రైతుల కోసమే రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశాం. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాం. వరి వేస్తే ఉరి అనిమీరంటే.. రైతులు పండించిన ప్రతీ గింజ మా ప్రభుత్వం కొంటుంది. వ్యవసాయం పండుగ చేసి చూపిస్తున్నాం.. ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వంలో కమిషన్లు తీసుకున్నారని మండిపడ్డారు.మా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం రెండేళ్లల్లో రూ. 9 వేల కోట్లు ఖర్చు చేశాం.రెండేళ్లలో రూ.27 కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపారంలో ప్రోత్సహిస్తున్నాం ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం. రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసి పోయి కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడని ఎద్దేవా చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967